POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 3

సంచిక 3-4

వార్షిక చందా 300/-రూ॥

బదర్

తెలుగు వార పత్రిక

BADAR

The weekly Telugu magazine.

QADIAN

www.akhbarbadrqadian.in

18-25 జనవరి 2018, 01-08 రబిఉస్సాని 1439 హి.ఖ, 18-25 సులహ్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**నన్ను వ్యతిరేకించువారు, వారి అనుచరులు నా లోపాలను ఎత్తిచూపడంలో, నన్ను నాశనం చేయడం కోసం మోసపూరితమైన ఏ చిన్న అవకాశమును కూడ వదలలేదు. కాని చివరికి అల్లాహ్ తాలా నన్నే గెలిపించెను. అసత్యాన్ని తన పాదల క్రింద వేసి నలుపనంత వరకు అతడు ఈ పరంపరను విడిచిపెట్టడు.**

**ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

108వ నిదర్శనము: బరాహీనె అహ్మదీయలో పేర్కొనబడిన " اَرَدۡتُّ اَنۡ اَسۡتَخۡلِفَ فَخَلَقۡتُ اٰدَمَ. అనగా, నేను ఆదమ్‌ను ఖలీఫాగా నియమించాలని నిర్ణయించుకున్నాను " ఈ సువార్తవాణి 25 సంవత్సారాలుగా బరాహీనే అహ్మదీయలోనే గలదు. అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదీయలోని ఈ భవిష్యవాణిలో నన్ను ఆదమ్‌గా పిలిచెను. ఇలా నాకు నామకరణం చేయడంలో కూడ మరొక భవిష్యవాణి గలదు, అదేమనగా, ఏ విధముగానైతే దేవదూతలు ఆదమ్ (అ) లోపాలను ఎత్తిచూపుతూ, వారిని స్వీకరించకుండా తిరస్కరించారు, అయినా కూడ అల్లాహ్ తాలా ఆ ఆదమ్‌ను ఖలీఫాగా నియమించగా, వారి (అ) ముందు అందరు తమ శిరస్సులను వంచివలసి వచ్చెను. కావున అల్లాహ్ తాలా కూడ ఇక్కడ ఈ విధముగానే జరుగుతుందని ఈ సువార్త ద్వారా తెలియజేయడం జరిగింది. ఆ విధముగా నన్ను వ్యతిరేకించువారు, వారి అనుచరులు నా లోపాలను ఎత్తిచూపడంలో, నన్ను నాశనం చేయడం కోసం మోసపూరితమైన ఏ చిన్న అవకాశమును కూడ వదలలేదు. కాని చివరికి అల్లాహ్ తాలా నన్నే గెలిపించెను. అసత్యాన్ని తన పాదల క్రింద వేసి నలుపనంత వరకు అతడు ఈ పరంపరను విడిచిపెట్టడు.

109వ నిదర్శనము: " **వకజాలిక మనన్న అలా యూసుఫ లినస్రిఫ అన్‌హు సూఅ వల్ ఫఅషాఅ, వలి తుంజిర ఖౌమన్ మా ఉంజిర ఆబాఉ హుం ఫ ఉమ్ ఘాఫిలూన్"** బరాహీనే అహ్మదీయలో పొందుపర్చి ప్రచురించబడినది. బరాహీనే అహ్మదీయ పుట 555లో చూడండి. అనగా మేము మా చిహ్నాల ద్వారా యూసుఫ్ (అ)కు ఉపకారము చేసినాము. తద్వారా అతని పట్ల చేయు నిందారోపణలు, అతనిలో వెతుకుతున్న లోపాల నుండి అతనిని కాపాడాము. ఫలితముగా నీవు మా ఈ చిహ్నాల వైభవముతో నిర్లక్ష్యము వహించువారిని హెచ్చరించగలవు. ఎందుకనగా అల్లాహ్ తాలా ఎవరికైతే గౌరవాన్ని, ప్రతిష్టతను అనుగ్రహించునో, వాస్తవానికి వారి హితోపదేశమే ప్రజలపై ప్రభావం చూపుతుంది. ఈ సూవార్త వాణిలో అల్లాహ్ తాలా నా నామమును యూసూఫ్‌గా పేర్కొనెను. ఇలా నామకరణం చేయడంలో కూడ ఒక భవిష్యవాణి గలదు. అదేమనగా, యూసూఫ్ (అ) సోదరులు తమ మూర్ఖత్వం వలన యూసూఫ్ (అ) ను దు:ఖానికి గురిచేసినట్లుగా, మరియు వారిని నాశనం చేయుటకు చేయకూడని ప్రయత్నాలు చేసినట్లుగా, నీతో కూడ ఇలాగే వ్యవహరించునని తెలుపడం జరిగింది. ఇందులో పేర్కొన్న సూచన ప్రకారం ధార్మిక సోదరులైన కొందరు నన్ను నాశనం చేయుటకు, నన్ను అంతమొందించుటకు ఎన్నో విధాలుగా ప్రయత్నించెదరు. కాని చివరికి వారు అపజయమును పొందెదరు. అంతేగాకా ఏ వ్యక్తిని మీరు అవమానించుటకు ప్రయత్నించారో, ఆ వ్యక్తికి నేను కిరీటంను తొడిగాను అని ఆ తరువాత అల్లాహ్ తాలా వారిపై బహిర్గతం చేయును. అప్పుడు "మనమే తప్పు చేశామని" వారిలో అనేకులు గుర్తించెదరు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా మరొక సువార్తవాణిలో ఈ విధముగా తెలుపెను.

یَخِرُّوۡنَ عَلَی الۡاَذۡقَانِ سُجَّدًا۔ رَبَّنَا اغۡفِرۡلَنَا اِنَّا کُنَّا خَاطِئِیۡنَ۔ تَاللّٰہِ لَقَدۡ اٰثَرَکَ اللّٰہُ عَلَیۡنَا وَاِنۡ کُنَّا لَخَاطِئِیۡنَ۔ لَا تَثۡرِیۡبَ عَلَیۡکُمُ الۡیَوۡمَ۔ یَغۡفِرُ اللّٰہُ لَکُمۡ۔ وَھُوَ اَرۡحَمُ الرّٰحِمِیۡنَ۔

అనగా వారు తమ గడ్డములతో సాష్టంగములు చేస్తూ, ఓ మా దైవమా! మేము పాపాత్ములము, మమ్ము క్షమించుము అని వేడుకొందురు. ఆ తరువాత వారు నిన్ను ఉద్దేశించి దేవుడు మా అందరిలో నిన్ను మాత్రమే ఎన్నుకున్నాడని, మరియు మేమందరము పాపాత్ములమని దేవుని సాక్షిగా తెల్పుచున్నామని అంగీకరించెదరు. అప్పుడు దేవుడు ప్రాయశ్చిత్తం చేసుకునే వారితో " ఈ రోజు మీపై ఎలాంటి అభియోగం లేదు, ఎందుకనగా మీరు విశ్వసించారు, కావున దేవుడు మీ గత పాపములన్నింటిని క్షమించును, అతడు పరమ కారుణ్యమూర్తి" అని సమాధానం ఇచ్చును.

మొత్తానికి ఈ భవిష్యవాణిలో రెండు గోప్యమైన విషయాలు గలవు: అందులో ఒకటవది: రాబోవు కాలంలో వ్యతిరేకించుటలో కౄరముగా వ్యవహరించు వారు జన్మించెదరు. వీరిలో యూసూఫ్ (అ) సోదరులలో వారి పట్ల ఈర్ష్య పేరిగినట్లుగా వీరిలో కూడ పెరుగును. అప్పుడు వారు బద్ధ శత్రువులుగా మారెదరు, ఆపై అంతమొందించుటకు, నాశనం చేయుటకు వివిధ మార్గాలను ఎంచుకొందురు. వ్యతిరేకులు పుట్టుకొచ్చి అరాచాకాలు చేయుదురనే విషయం ఈ భవిష్యవాణిలో గలదు. ఎందుకనగా ఈ విషయం బరాహీనే అహ్మదీయలో 25 సంవత్సరాల క్రితమే పేర్కొనడం జరిగింది. ఆ సమయంలో ముస్లిం సమాజంలో నాకంటు శత్రువులు ఎవరు లేకుండిరి. పైగ అప్పటి వరకు బరాహీనే అహ్మదీయ ప్రచురించబడలేదు. అలాంటప్పుడు వ్యతిరేకత ఎందుకు ఏర్పడుతుంది. కావున "ముందుగా ముస్లిం సమాజ పరముగా సోదరులుగా ఉండెవారు ఒక సమయంలో ప్రాణహాని తలపెట్టుటకు సిద్ధపడుదురు" అనే విషయంలో ఎలాంటి సందేహము లేదు. ఇదొక గోప్యమైన విషయం. దీనిని అల్లాహ్ తాలా సమయానికి ముందే తెలియజేసినాడు. ఈ విషయం బరాహీనే అహ్మదీయలో పొందుపర్చడం జరిగింది.

ఈ భవిష్యవాణిలో గల రెండవ గోప్యమైన విషయమేమనగా, చివరికి ఆ వ్యతిరేకులందరు బూడిదగా మారి మట్టిలో కలిసెదరు. అందులో గల అనేకులు యూసూఫ్ (అ) సోదరుల వలే ప్రాయశ్చితము చేసుకొందురు. అప్పుడు దేవుడు ఎవరు ఊహించని విధముగా, యూసూఫ్ (అ) కు కిరీటం తొడిగినట్లుగా నాకు గౌరవంను కల్పించును. పేరు ప్రతిష్టలను ప్రసాదించును. ఈ భవిష్యవాణిలో తెల్పిన విధముగా చాలా భాగం పూర్తి అయినది. ఎందుకనగా నా నశనంను కోరుకునే శత్రువులు ఎందరో పుట్టుకొచ్చారు. వాస్తవానికి వారు తమ ఆలోచనల పరముగా యూసూఫ్ (అ) సోదరుల కన్న దుష్టులు. కాని అల్లాహ్ తాలా కొన్ని లక్షల మంది ప్రజలను నా అనుచరులుగా ప్రసాదించి, నాకు గౌరవ మర్యాదలను, పేరు ప్రతిష్టలు కల్పించి, వారిని అవమానపరిచెను. ఇంతకు మించి కూడ నా గౌరవాన్ని చాటిచెప్పె రోజులను కూడ అల్లాహ్ తాలా తీసుకవచ్చును. విచక్షణ గుణం కల్గిన వ్యతిరేకులు **"రబ్బనఘ్ ఫిర్‌లన అన్న కున్న ఖాతిఈన్ "**, మరల " **తల్లాహి లఖద్ ఆసరక అల్లాహ్ అలైన వ ఇన్ కున్న ల ఖాతిఈన్.**"ను ప్రకటించుకొందురు.

110వ నిదర్శనము: **"ఇన్నా ఆతైయినా కల్ కౌసర్- సుల్లతున్ మినల్ అవ్వలీన్ వ సున్నతున్ మినల్ ఆఖరీన్"** అను సూవార్తవాణి బరాహీనే అహ్మదీయలో గలదు. కావున బరాహీనే అహ్మదీయ, పుట 556ను చూడండి. అనువాదము: మేము నీకు అధిక సంఖ్యాక వర్గము గల ఒక సమాజమును ప్రసాధిస్తాము. ఒక వర్గమువారు ఆపదలు రావడానికి ముందే విశ్వసించెదరు. మరొక వర్గము ఆపదలు, శిక్షలను చూసి విశ్వసించెదరు. బరాహీనే అహ్మదీయలో ఉన్నటువంటి సువార్తవాణులకు 25 సంవత్సరాలు గడిచాయని నేను ఎన్నో సార్లు ప్రస్తావించాను. నాతో ఒక్క వ్యక్తి కూడ లేని సమయంలో అందిన సూవార్త వాణులు అవి. ఒకవేళ నేను చెప్పినది సరైనది కానిచో నా వాగ్దానాలన్ని అసత్యమైనవే అగును. కావున ఇక్కడ బహిర్గతమయ్యే విషయం ఏమిటనగా, నేను ఒంటరిగా, నిస్సహాయ స్థితిలో ఉన్న సమయంలో కొన్ని వేల మంది నీ బైఅత్ చేయుకాలం రాబోతుందని తెల్పే సువార్తవాణులు బరాహీనే అహ్మదీయలో పొందుపర్చబడ్డాయి. నేడు ఆ సువార్త వాణులు పూర్తిగావడను మనము చూస్తున్నాము. గోప్యమైన విషయాలను తెలియజేయు శక్తి కేవలం దేవునికి తప్ప మరేవరికి లేదు. ఈ విశిష్ట లక్షణం కేవలం దేవుడొక్కడికే ప్రత్యేకం. కాని మా వ్యతిరేకుల దృష్టిలో మాత్రం ఈ విశిష్ట లక్షణం కూడ దేవుడికి ప్రత్యేకం కాదు. వీరు ఎంత వరకు దిగజారిపోయారో చూడండి.

**(హాఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 269)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:- (రెండవ భాగం)

**వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.**

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**

(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాత)

ఈ అంశంను గూర్చి మరొక సూక్తిలో ఈ విధముగా గలదు:

**ఇన్నల్లాహ్ ష్తర మినల్ మూమినీన అన్‌పుసహుం వ అమ్ వాలుహుం బి అన్నలహుం జన్నత. (తౌబహ్: 111)**

అనగా: నిశ్చయముగా అల్లాహ్ విశ్వాసుల నుండి వారి ప్రాణాలను, వారి ధనమును వారికి స్వర్గమునిచ్చుటకై విక్రయములు జరుపెను.

చేసిన వాగ్దానాలను నెరవేర్చు సత్యమైన అల్లాహ్ నుండి ఒక వ్యక్తికి తాను జీవించి ఉండగానే స్వర్గమును పొందు శుభవార్త లభించినచో అతడు తన జీవిత లక్ష్యమును పొందిన వాడగును. ఈ సూక్తి చివరి భాగంలో అల్లాహ్ తాలా ఆర్ధిక త్యాగాలను చేయు సైనికులకు ఎంతో స్పష్టముగా పదాలతో ఈ శుభవార్తనిచ్చెను. అదేమనగా, తమ రక్తంను చెమటగా మార్చి సంపాదించిన పవిత్ర సంపధ నుండి నా ప్రీతి కొరకు ఖర్చు చేయు వారలారా! నేను మీకు తెల్పునదేమనగా,

**ఫస్తబ్షిరూ బిబఇకు ముల్లజి బాయఅతుం బిహి వ జాలిక హువల్ ఫౌజుల్ అజీం. (తౌబహ్: 111)**

అనగా అతడితో చేసిన ఈ వ్యాపారమునకు మీరు సంతోషపడుదు, చాలా గొప్ప విజయమిదే.

మన కరుణామయుడైనా, దయాసాగరుడైనా అల్లాహ్ మనపై ఎంతటి ఉపకారం చేశాడనగా, అతడే మనలను పుట్టించెను, అతడే మనకు జీవితంను ప్రసాధించెను. అతడే సంపాదించే శక్తిని ఇచ్చెను, అంతకు మించి అతడు ఇచ్చిన అనుగ్రహము, అతని కరుణ ద్వార సంపాదించిన ధనములో నుండి ఒక భాగమును అతని ప్రీతి కొరకు అతని మార్గములో ఖర్చు చేసినందున ఆ దైవం ఎంతో సంతోషించి ఫలితముగా స్వర్గము లభించుననే శుభవార్తను ఇచ్చెను. నిజము చెప్పదలచినచో ఒక విశ్వాసికి ఇంతకు మించిన మరొక అద్భుతమైన బహుమానం ఏదైన ఉండునా?.

దైవ మార్గములో ఖర్చు చేయు విషయంను గూర్చి, ఈ పుణ్యకార్యములో అలసత్వం వహించు వారిని నిర్లక్ష్యం వదిలివేయమని హెచ్చరిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను:

**యా అయ్యు హల్లజీన ఆమను అన్ఫికు మిమ్మ రజక్‌నా కుం, మిన్ ఖబిలి అన్ యాతియ యౌమున్ ల్లా బైఉన్ ఫిహి వలా ఖుల్లతున్ వలా షఫా అతున్ వల్ కాఫి రూన హుముజ్వాలిమూన్. (సురహ్ బఖరహ్ : 255).**

అనగా ఓ విశ్వాసులారా! క్రయ విక్రయాలు గాని, స్నేహము కాశ్రీనని, మధ్యవర్తిత్వము కాని ఉండని దినము రాక ముందే మేము మీకు ప్రసాదించిన దానిలో నుండి వినియోగపర్చుడు. అవిశ్వాసులే అన్యాయము చేయువారు.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, దైవ మార్గములో ఖర్చు చేయని వారిని అల్లాహ్ తాలా దౌర్జ్యనుడని పేర్కొనెను. పరలోకములో లభించే అద్భుత బహుమానాలకు బదులుగా కేవలం తాత్కలికమైన ఈ ప్రాపంచిక సంతోషాలకు, సౌఖ్యములకు ప్రాధాన్యత నిచ్చే వారిని మించిన మరొక దౌర్భాగ్యుడు ఎవరైన ఉండునా?.

దైవానుగ్రహమును చేకూర్చునటు వంటి ఈ కొన్ని పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ప్రస్తావన తరువాత మనమిప్పుడు మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రధమైన, మార్గ దర్శకమైన ప్రవచనములను కూడ పరిశీలించుదాం. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ మానవుని వద్ద ఎలాంటి విద్యా బుద్ధులు నేర్చుకొని నిరక్ష్యరాసులు, వారు కేవలం సర్వజ్ఞాని అయిన అల్లాహ్ తాలా నుండే ప్రపంచము మొత్తంనకు మార్గదర్శకం చేయు, సన్మార్గం చూపు విద్యను అభ్యసించెను. ఆర్ధిక త్యాగాలకు చెందిన అంశంలో కూడ వారు తమ సమాజీకులకు అసాధారణమైన మార్గదర్శకం చేసి చూపిరి. వాటిలో కొన్నింటిని ఉదాహరణగా మీ ముందు ప్రస్తావించెదను. వారి ప్రతి ఆదేశము ఎంతో శ్రద్ధతో చదువి, గుర్తుంచుకోవలసినవి.

ఒక దైవాధారిత ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: "ఓ ఆదమ్ సంతానమా! నీవు విశాల హృదయంతో దైవ మార్గములో ఖర్చు చేయుము. ఫలితముగా అల్లాహ్ తలా కూడ నీపై ఖర్చు చేయును. "

**(ముస్లిం కితాబు జ్జకాత్, హదీస్ 2308)**

మరో ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. "అల్లాహ్ తాలా ఒక వ్యక్తికి ధనమును ప్రసాదించి, ఆ ధనమును సరైన మార్గములో ఖర్చు చేయుటకు కావలసిన అసాధారణమైన విజ్ఞానాన్ని అందించినచో," అట్టి వ్యక్తి గర్వించదగిన వ్యక్తి.

**(బుఖారి, కితాబు జ్జకాత్, బాబ్ ఇన్ఫాఖుల్ మాలి ఫి హఖ్ఖహు)**

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. "సంపద అధికముగా ఉన్న వ్యక్తియే ధనవంతుడు కాదు, ఎవరి హృదయం విశాల దృక్పథంను కల్గి ఉండునో వారే ధనవంతులు, అనగా మనస్పూర్తిగా దేవుని మార్గములో లెక్కచేయకుండా ఖర్చు చేయువారు. "

**(తిర్మిజి, అబువాబు జ్జుహద్, బాబ్ మా జాఅ ఇన్నల్ ఘని ఘని ఉన్నఫ్సి.)**

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: "దేవుని మార్గంలో ఖర్చు చేసిన వ్యక్తికి, ఫలితముగా ఏడు వందల రెట్లు అధికముగా ప్రతిఫలమును అందించును."

**(తిర్మిజి, బాబ్ ఫజల్ అన్నఫకతు ఫి సబీలిల్లాహి)**

మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు: "సత్కార్యములన్నింటిలో ఉత్తమమైన సత్కార్యము దాన ధర్మాలు చేయుట."

**(అల్ ముఅజిముల్ కబీర్ లిల్ తిబ్రాని, హదీస్ సంఖ్య 12663, కన్‌జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16015)**

మరొక హదీస్‌లో ఇలా గలదు: "ప్రతి రోజు ఉదయం ఇరువురు దేవదూతలు అవతరించెదరు, వారిలో ఒకరు ఓ అల్లాహ్! దైవ మార్గములో ఖర్చు చేయువారికి శ్రేష్టమైన ప్రతిఫలములను సమకూర్చుము, మరియు వారి అడుగుజాడలో నడుచువారిని కూడ పుట్టించుము. అని, రెండవ దూత ఓ అల్లాహ్! ధనమును నిల్వచేయు వారిని వినాశనం చేయుము, అనుగ్ర రహితులను చేయుము. అని దుఆలు చేయుదురు. "

**(బుఖారి, కితాబుజ్జకాత్, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా, ఫ ఇమ్మా మన్ అతా వత్తఖా, అల్లాహుమ్మ అఅత మున్‌ఫిఖ్ మాల ఖలఫన్)**

(ఉత్తమమైన, సంస్కారవంతమైన సంతానంను పొందని వారికి ఈ హదీస్‌లో ఒక గొప్ప హితబోధ గలదు. ఓ పరీక్షించే వారలారా! ఈ చిట్కాను కూడ పరీక్షించి చూడు.)

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: "దేవుని మార్గంలో ఖర్చు చేసి, దేవుని వద్ద భద్రపర్చుకున్నదే మీ అసలైన సంపద. మిగిలిన సంపద అంతయు మీ వారసులదే."

**(ముస్లిం కితాబు జ్జకాత్ బాబ్ బయాన్ అన్న అఫజల్ సద్ఖతు అస్సహీహు అశ్శహీహు హదీస్ సంఖ్య 2383)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: "ముసల్మాను వ్యక్తి దాన ధర్మాలు చేసినచో అతని ఆయుష్షు పెరుగును. నీచ మరణం నుండి కాపాడబడును." **(కన్‌జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16062)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: "ప్రతి సమాజానికి ఒక పరిశీలన గలదు, నా సమాజం మాత్రం ధనముతో పరీక్షించబడును."

**(తిర్మిజి కితాబుజ్జుహద్, బాబ్ మా జాఅ అన్ ఫితునతి హాజల్ ఉమ్మతి ఫిల్ మాలి.)**

మరల ఇలా గలదు: "దైవ మార్గములో లెక్క పెట్టుచు ఖర్చు చేయకుము, అలా చేసినచో అల్లాహ్ తాలా కూడ మీకు లెక్క ప్రకారముగానే ప్రతిఫలమును ఇచ్చును. మీ ధన సంచులను లోభితనంతో మూటలు కట్టి దాచుకోకుము, అలా చేసినచో అవి అలానే కట్టి పడి ఉండును. కావున మీకు సాధ్యమైనంత వరకు విశాల భావనతో ఖర్చు చేయుము." **(రాబోవు సంచికలో)**

# జుమా ప్రసంగము

12 రబిఉల్ అవ్వల్ అనే రోజు ఎంతో ప్రాముఖ్యత కల్గినటు వంటి రోజు. అల్లాహ్ తాలాతో ప్రకాశవంతమైన సూర్యుడు (సిరాజే మునీర్) అనే బిరుదును పొందినటువంటి ఒక తేజస్సు (హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం) ఈ రోజునే ప్రపంచములోకి అడుగుపెట్టడం జరిగింది.

ఆ తేజస్సు ప్రపంచమంతటిని ఆధ్యాత్మిక వెలుగుతో నింపవలసి ఉండెను. కావున అలానే నింపబడడం జరిగింది. అదే విధముగా ప్రపంచమలో దేవుని సామా్రజ్యమును నెలకొల్పవలసి ఉండెను. కావున అలానే నెలకొల్పడం జరిగింది. సంవత్సారాల కొలది నిర్జీవముగా పడి ఉన్నవారికి ఆధ్యాత్మిక జీవితాన్ని అందించవలసి ఉండెను. కావున అది కూడ అందిచడం జరిగింది. ప్రపంచానికి శాంతిని, సౌభాగ్యాన్ని చేకూర్చవలసి ఉండెను, కావున చేకూర్చడం జరిగింది. అందుకే ఆ తేజస్సును అల్లాహ్ తాలా **వమా అర్‌సల్‌నాక ఇల్లా రహమతన్ లిల్ ఆలమీన్** అని సంభోదించెను.

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మన కోసం ఏకేశ్వరోపాసానపు విధానాన్ని స్థిరపర్చి చూపెను. ఆరాధనల పద్ధతులను కూడ స్థిరపరిచెను. సద్గుణాలకు ప్రతిరూపమును స్థిరపర్చి చూపెను. దేవుని దాసుల హక్కులను చెల్లించు మార్గాలను కూడ స్థిరపర్చి చూపెను. కాని విచారకరమైన విషయమేమనగా, నేటి ముసల్మానులలో అధికులు ప్రవక్త పట్ల అభిమానాన్ని ప్రకటిస్తున్నారు కాని, ఆచరణలు మాత్రం మన ప్రియతమ నాయకుడు బోధించిన బోధనలకు మరియు వారు (స) ఆచరించి చూపిన సాంప్రదాయానికి పూర్తి భిన్నముగా ఉన్నాయి.

మేము అనుసరించే ప్రవక్త శాంతి కాముకుడు, సౌభ్రాతుత్వపు చక్రవర్తి, ప్రపంచమంతటికి కారుణామూర్తి, దైవారాధనలో అత్యున్నత ప్రమాణిక స్థాయిని నెలకొల్పినవారు, ఉత్తమ సద్గుణాలు గలవారు, మేము దైవాదేశము ప్రకారము వారి సాంప్రదాయమును అనుసరించేవారము,

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలనే మనము స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసానపు విజ్ఞానమును పొందగలము. వారి (స) సాంప్రదాయమును అనుసరించడం వలనే మనము అల్లాహ్ తాలా వరకు చేరుకోగలము.

కావున పూర్వీకుల అడుగుజాడలో నడవవలసిన ఈ చివరి కాలపు సమాజ సభ్యుల బాధ్యత ఏమనగా, ఏ ఆదర్శమును అనుసరిస్తూ అనుచర వర్గీయులు ఆరాధనలలో ఉన్నత ప్రామాణిక స్థాయిలను నెలకొల్పినారో, ఆ ఉన్నత ప్రామాణికమును కూడ మనము మన ప్రార్థనలో నెలకొల్పవలెను. అంతేగాని కేవలం ప్రాపంచిక వ్యవహారములకే పరిమితమై పోకూడదు.

నేడు కూడ వారి (స) బోధనల, ఆచరణల సత్యత యొక్క ఉన్నత ప్రామాణికములు ముస్లిమేతరులను కూడ ఇస్లాంనకు అతి సమీపంనకు తీసుకవచ్చుటకు దోహదపడుచున్నాయి. అంతేగాని అసత్యము, అబద్దము, మోసం ఇవి ఇస్లాంకు వ్యతిరేకముగా ద్వేషమును పెంచుటకు కారణమగును కాని, ఇస్లాంకు సమీపంనకు తీసుకవచ్చుటకు అనుకూలించవు.

తమ గుణగణాలను ఎల్లప్పుడు చక్కగా ఉంచుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ఇదే ఒక అహ్మదీయుని విశిష్టత కావలెను. నేడు ముసల్మానులలో అలజడులు, అరాచకాలు నెలకొనుటకు కారణం కూడ సుగుణాల ప్రామాణికము దిగజారిపోవడమే. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శమును ప్రజలు మరచిపోయారు.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 01 డిసంబర్ 2017 (01 ఫతహ్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

إِيَّاكَ نَعْبُدُ وَ إِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

12 రబిఉల్ అవ్వల్ అనే రోజు ఎంతో ప్రాముఖ్యత కల్గినటు వంటి రోజు. అల్లాహ్ తాలాతో ప్రకాశవంతమైన సూర్యుడు (సిరాజే మునీర్) అనే బిరుదును పొందినటువంటి ఒక తేజస్సు (హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం) ఈ రోజునే ప్రపంచములోకి అడుగుపెట్టడం జరిగింది. ఆ తేజస్సు ప్రపంచమంతటిని ఆధ్యాత్మిక వెలుగుతో నింపవలసి ఉండెను. కావున అలానే నింపబడడం జరిగింది. అదే విధముగా ప్రపంచమలో దేవుని సామా్రజ్యమును నెలకొల్పవలసి ఉండెను. కావున అలానే నెలకొల్పడం జరిగింది. సంవత్సారాల కొలది నిర్జీవముగా పడి ఉన్నవారికి ఆధ్యాత్మిక జీవితాన్ని అందించవలసి ఉండెను. కావున అది కూడ అందిచడం జరిగింది. ప్రపంచానికి శాంతిని, సౌభాగ్యాన్ని చేకూర్చవలసి ఉండెను, కావున చేకూర్చడం జరిగింది. అందుకే ఆ తేజస్సును అల్లాహ్ తాలా **వమా అర్‌సల్‌నాక ఇల్లా రహమతన్ లిల్ ఆలమీన్** (అన్బియా : 108) అని సంభోదించెను. అనగా మేము నిన్ను ప్రపంచానికి కరుణాప్రదాతగా పంపించడం జరిగింది. అది కూడ కేవలం మానవుల వరకే పరిమితం కాదు, పశుపక్షాదులకు కూడ కరుణా ప్రదాతవు. కేవలం ముసల్మానుల కోసమే కాకుండ ముస్లిమేతరులందరికి మరియు గతంలోనే కాకుండా నేడు, ఇక ముందు కూడ కరుణా ప్రదాతవు, ప్రతి ఒక్కరికి ప్రళయకాలం వరకు వారి (స) బోధనలు కరుణా మయమైనవిగా లభించును.

వారి(స)ని గూర్చి వారి అనుచరులకు అల్లాహ్ తాలాయే "అల్లాహ్ సందేశహరుడిలో మీ కోసం ఒక ఆదర్శం గలదు" అని తెలిపెను, ఆ పదాలు ఇలా గలవు. **లఖద్ కాన లకుం ఫి రసూలుల్లాహి ఉస్‌వతున్ హసనతున్ లిమన్ కాన యర్‌జుల్లాహ్ వల్ యౌమిల్ ఆఖిర వజకరల్లాహ్ కసీర** ( అల్ అహజాబ్: 22) అల్లాహ్ మరియు ప్రళయకాలంపై విశ్వాసం ఉంచి అల్లాహ్‌ను అసంఖ్యాకముగా స్మరించు ప్రతి వ్యక్తి కోసం నిశ్చయముగా అల్లాహ్ సందేశహరుడిలో ఒక ఆదర్శవంతమైన ఉదాహరణ గలదు. కావున ఒక ముసల్మానుడు ఆ ఆదర్శవంతమైన జీవితంను అనుసరించనిదే ముసల్మానుడిగా గుర్తించబడడు.

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మన కోసం ఏకేశ్వరోపాసానపు విధానాన్ని స్థిరపర్చి చూపెను. ఆరాధనల పద్ధతులను కూడ స్థిరపరిచెను. సద్గుణాలకు ప్రతిరూపమును స్థిరపర్చి చూపెను. దేవుని దాసుల హక్కులను చెల్లించు మార్గాలను కూడ స్థిరపర్చి చూపెను. కాని విచారకరమైన విషయమేమనగా, నేటి ముసల్మానులలో అధికులు ప్రవక్త పట్ల అభిమానాన్ని ప్రకటిస్తున్నారు కాని, ఆచరణలు మాత్రం మన ప్రియతమ నాయకుడు బోధించిన బోధనలకు మరియు వారు (స) ఆచరించి చూపిన సాంప్రదాయానికి పూర్తి భిన్నముగా ఉన్నాయి. వారు సకల లోకాలకు కరుణామయుడిగా అవతరించిరి. కాని వారి పట్ల అభిమానాన్ని ప్రదర్శించే ఈ ముస్లింలు, ఇలా 12 రబివుల్ అవ్వల్‌ను ఎంతో ఉత్సాహాముగా జరుపుకునే ఈ ముస్లింలు ఓ ప్రవక్తా! సల్లల్లాహు అలైహి వసల్లం, మేము మీ ఆదర్శవంతమైన జీవితంను అనుసరిస్తూ, మీ కరుణను ప్రపంచమంతట వ్యాపింప జేయుదుము అని ప్రతిజ్ఞ చేయుటకు బదులు ఏకంగా వీరు ముస్లిం దేశాలన్నింటిలో అల్లకల్లోల పరిస్థితులను నెలకొల్పుచున్నారు.

మేము అనుసరించే ప్రవక్త శాంతి కాముకుడు, సౌభ్రాతుత్వపు చక్రవర్తి, ప్రపంచమంతటికి కారుణామూర్తి, దైవారాధనలో అత్యున్నత ప్రమాణిక స్థాయిని

నెలకొల్పినవారు, ఉత్తమ సద్గుణాలు గలవారు, మేము దైవాదేశము ప్రకారము వారి సాంప్రదాయమును అనుసరించేవారము, అందుకే వారి జన్మదినమైన ఈ రోజు మా నుండి కేవలం ప్రేమాభిమానాలు, శాంతి సామరస్యముల చెలిమలు వెలువడుతాయని, ఈ విధముగానే నడుచుకోవాలని తమను అనుసరించే వారికి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించారని, వారి పట్ల ఈ విధమైన ఆకాంక్షను ఆశించారని, ఇవే వారి బోధనలని ముసల్మానులందరు తమ ఆచరణల ద్వారా ఈ శుభప్రదమైన రోజున నిరూపించే బదులు అందుకు భిన్నముగా ముస్లిం దేశాలలోనే అలజడులు సృష్టిస్తున్నారు. అంతేగాకా నేను ముందుగా తెల్పినట్లు ఈ ముసల్మానుల ఆకృత్యాల వలన కేవలం ముస్లిం దేశస్థులే గాకా ముస్లిమేతర దేశ ప్రజలు కూడ భయభ్రాంతులకు గురి అవుచున్నారు.

ప్రత్యేకించి పాకిస్తాన్‌లో ఈ అల్లరులు ఒక చోటు నుండి మరొక చోటుకు వ్యాపించకుండ ఉండుటకు కొన్ని పట్టణాలలో మొబైల్ ఫోన్ సర్వీస్‌లను నిలిపివేయడం జరిగింది. పలు కూడళ్ళలో, ముఖ్య దారులలో పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను మొహరించడం జరిగింది. ప్రవక్త జన్మదిన వేడుకలు జరుపుకోవడం అనగా, సామాన్య మానవుడు ఆందోళనకు గురిచెందు విధముగా జరుపుకోవడమా?, మరో ప్రక్క ప్రభుత్వం శాంతి, బద్రతలను కాపాడడం కోసం, చట్టాలను ఇతరులు చేతులోకి తీసుకోకుండ ఉండడం కోసం రక్షణ చర్యలు చెపట్టసాగింది. మన ప్రియతమ నాయకుని నామముతో అహ్మదీయులకు వ్యతిరేకముగా నడుచుకోవడం, దూషించడం వారి దినచర్యగా మారింది. కాని నేటి ఈ శుభప్రదమైన రోజున కూడ అహ్మదీయులను దూషించడంలో వారు హద్దులు మీరడం జరుగుతుంది. ఇలాంటి చేష్టల ద్వారా వారు ఆ వైభవోపేతమైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ మర్యాదలను పెంచుతున్నామని తమకు తాముగా భావిస్తుంటారు. కొన్ని రోజుల క్రితమే పాకిస్తాన్‌లోని ఎన్నో పట్టణాలను వీరు ముట్టడి చేసి, దర్నాలు నిర్వహించారు. వారి చర్యలు పట్టణంలోని సాధారణ పౌరులందరిని ఇబ్బందులకు గురి చేశాయి. వ్యాపారాలు కుప్పకూలిపోయాయి. రోగులు ఆసుపత్రికి చేరుకోలేని దుస్థితి. పాఠశాలలు, దుకాణాలు మూసివేయడం జరిగింది. అధికులకు ఇంట్లో అన్నపానియాలకు చెందిన సరుకులు అయిపోయినచో తమ పిల్లల కోసం వాటిని కొనుక్కోలేని దుస్థితి ఏర్పడింది. దేశానికి, జాతికి కొన్ని వందల కోట్ల నష్టం వాటిల్లింది. ఇదంతా ప్రముఖ ఉలమాల "ప్రవక్తపై అభిమానం" అనే నినాదపు ప్రదర్శన వలన చోటుచేసుకుంది. వాస్తవానికి ఆ ప్రవక్త సకల లోకాలకు కరుణాప్రదాత. వారే మనకు దారుల హక్కులను చెల్లించమని బోధించిరి. వారు (స) ఇలా బోధించిరి: **" దారులలో అల్లరులు, ఆక్రంధనలు చేయకుము."**

(సహీ బుఖారి, కితాబుల్ బుయూ బాబ్ కరాఅతుస్సఖబ్ ఫిస్సొఖి, హదీస్ 2125)

"రహదారులలో కూర్చోకూడదు" అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపగా, కొందరు అనుచరులు " హుజూర్ మేము తప్పని పరిస్థితులలో రహదారులపై కూర్చోవలసి వస్తుంది" అని విన్నవించుకొనిరి. ఎందుకనగా ఆ కాలంలో వ్యాపారం చేయుటకు ఎలాంటి ప్రత్యేక స్థావరాలు ఉండేవి కావు, కూర్చోని వ్యాపపార కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు ఎలాంటి కార్యాలయాలు ఉండేవి కావు. అందు కోసమే రహదారుల వెంట, దారుల వెంట కూర్చోని వ్యాపారాలు చేసుకునే వారు. వారి విన్నపంను ఆలకించిన తరువాత హుజూర్ (స) " అలా అయినచో రహదారుల హక్కులను చెల్లించగలరు " అని మరల హితోపదేశం చేసిరి. మరల అనుచర వర్గం ఓ ప్రవక్తా! రహదారుల హక్కులు అనగా ఏమిటి? అని అభ్యర్థించిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " మీ చూపులను నేలపై కేంద్రీకరించండి, (బాటసారులకు) ఇబ్బందులు కలుగకుండా కూర్చొనుము, సలాంకు సమాధానం తెల్పుము, మంచిని బోధించుము, చెడును నిరోధించుము ఇవే రహదారుల హక్కులు " అని అనుచర వర్గానికి సమాధానం ఇచ్చిరి.

(సహీ బుఖారి, కితాబుల్ మజాలిమ్ వల్ ఘజబ్, బాబ్ అఫ్నియతు ద్దూరు వల్ జులూస్ ఫీహా....హదీస్ 2465)

కాని వీరు మాత్రం ప్రవక్త అభిమానపు పేరుతో దారులను మూసివేసి సామాన్య ప్రజలకు సమస్యలను తెచ్చి పెడుతున్నారు. అయినా కూడ వారి దృష్టిలో వారే ధార్మిక గుత్తేదారులు. అందుకే వారు తమకు ఇష్టము వచ్చినట్లుగా ఎవరిని పడితే వారిని అవిశ్వాసులని, ఎవరిని పడితే వారిని విశ్వాసులని ప్రకటిస్తుంటారు. మొత్తానికి వారి స్వప్రయోజనాల లబ్ధి దృష్ట్యా ఇలాంటి చర్యలకు వారు పాల్పడుతుంటారు. ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలకు, వారి ఆదర్శవంతమైన జీవితంనకు ఈ ఉలమాల ప్రవర్తనలకు ఏ మాత్రం దూరపు పోలికలు కూడ కనిపించడం లేదు. వీరు ఏ విధముగానైన ప్రవర్తించగలరు, కాని అహ్మదీయులమైన మనము కేవలం ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శవంతమైన జీవన విధానాన్ని అన్ని కోణాలలో పరిశీలించి, అనుసరించాలి, దానిని ఆచరించుటకు తమ శక్తి, సామర్థ్యాలకు అనుగుణముగా అన్ని విధాలుగా ప్రయత్నించాలి. నేను ఇప్పుడు ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శవంతమైన జీవిత ఘట్టాలలో కొన్నింటిని మీ ముందు ప్రస్తావించెదను. వారి(స) కి అల్లాహ్ తాలాతో గల ప్రేమాభిమానాలను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: " ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక స్వభావుడిని ఎంతో పిచ్చిగా, అభిమానుడిగా ప్రేమించెను. ఫలితముగా ఈ ప్రపంచములో ఎవరు పొందలేని ఒక అద్భుత స్థానమును పొందిరి. అల్లాహ్ తాలాతో వారికి గల అభిమానమును చూసి సాధారణ ప్రజలు కూడ **అషిక ముహమ్మదున్ అలా రబ్బిహి** అనగా, ముహమ్మద్ తన దేవుడికి అంకితమైపోయాడని చెప్పుకునేవారు. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 273. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

మరల ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమానాలను గూర్చి తెలుపుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపెను: " అన్యారాధులు అపవిత్రులు, దుర్గంధులు, దుష్ట ప్రాణులు, మూర్ఖులు, షైతాన్ వారసులు వారి ఆరాధకులు అగ్నికి ఆహుతి అగుదురు, నరకంలో పడవేయబడుదురు అనే సూక్తులు అవతరించినప్పుడు అబూ తాలిబ్ ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ వద్దకు పిలిచి, ఓ నా సోదర కుమారా! నీ దూషణల వలన మన జాతి వారు తీవ్ర ఆవేదనకు గురి అవుచున్నారు. నిన్ను అణిచివేయుటకు బహుశా ఎత్తుగడలు కూడ వేస్తుండవచ్చును. నీతో పాటు నన్ను కూడ. నీవు వారి విజ్ఞానులను మూర్ఖులంటున్నావు. వారి పెద్దలను నీవు దుష్ట ప్రాణులంటున్నావు, వారి గౌరవప్రదమైన ఆరాధకులను నీవు నరక గుండం, నరకపు ఇంధనం అని ప్రచారం చేస్తున్నావు. సాధారణముగా వారందరిని అపవిత్రులు, షైతాన్ వారసులు, దుర్గంధులు అని పిలుస్తున్నావు. నేను నీ శ్రేయస్సు కోరుతూ నీకు ఒక విషయంను తెల్పుచున్నాను. నీ మాటలను అదుపు తప్పనివ్వకు, ఇతరులను దూషించుటంను వీడుము. అలా కానిచో నేను నీ కోసం జాతి వారితో పోరాడు శక్తిని కల్గి లేను."(వారి పిన తండ్రి వారి (స)తో అన్న మాటలు ఇవి) హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇలా తెల్పిరి: " అందుకు ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం ఇచ్చిరి. ఓ పిన్నాన్నా! నేను చేసేవి దూషణలు కావు. వాస్తవాలను తెలుపుచున్నాను, వారి మనో వాంచలను ఉద్దేశించే మాట్లాడుచున్నాను. నేను ఈ కార్యము కోసమే పంపబడినాను. ఈ కార్య సాధనలో ఒకవేళ నన్ను మరణం ఆవహించనున్నచో నేను సంతోషంగా దానిని స్వీకరించెదను. ఈ మార్గానికే నా జీవితమును అంకితం చేశాను. మృత్యు భయంతో నేను సత్యాన్ని వెల్లడించుటకు వెనుకాడను. ఓ పిన్నాన్నా! ఒకవేళ నీ శారీరక బలహీనతల వలన, ఎదురయ్యే సమస్యల వలన నీవు భయపడుచున్నచో నిస్సందేహముగా నీవు నీ ఆశ్రయ కవచం నుండి నన్ను విడిచిపెట్టుము. దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నా, నాకు నీ అవసరం లేదు. దేవుని ఆదేశాలను విస్తరింపజేయుటలో నేను ఎన్నడు వెనుకాడను. దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను, నీ సహాయ సహకారాలు నాకు అవసరం లేదు. దేవుని ఆదేశాలను ప్రచారం చేయకుండా నేను ఉండలేను, నా దేవుని ఆదేశాలు నాకు నా ప్రాణము కన్న ఎక్కువ ప్రియమైనవి. దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. ఒకవేళ నేను ఈ మార్గములో ప్రాణాలు కోల్పోయినను, పదే పదే జీవిస్తూ ఈ మార్గంలోనే మరణించాలని ఆశిస్తున్నాను. ఇది భయపడు సందర్భము కాదు. అతని మార్గంలో కష్టాలను ఎదుర్కొంటున్నందుకు నాకు ఎంతో ఆనందముగా ఉన్నది. ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రసంగం చేయుచున్నప్పుడు వారి ముఖములో సత్యం, సృజనాత్మకతతో కూడిన వినయం స్పష్టముగా కనిపించసాగింది. ఆ҆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రసంగమును ముగించిన తరువాత వారి (స) లో గల సత్యవంతమైన తేజస్సును చూసి తట్టుకోలేక అబూతాలిబ్ కన్నీరు చెందుతూ వారి (స) తో ఇట్లనిరి: నీ ఈ ఉన్నత స్థాయిని నేను గుర్తించలేకపోయాను. నీ వైభవము, ఘనత ఎంతో అరుదైనది. వెళ్ళుము, నీవు నీ కార్య సాధనలో నిమగ్నము కమ్ము. నాకు శక్తి ఉన్నంత వరకు నేను నీకు సహకరించెదను."

(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 110-111).

మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను విశ్వసించడం వలన నేడు అహ్మదీయులమైన మనలను ముస్లిమేతరులని నిందించడం జరుగుతుంది.

నేను ఇప్పుడు ప్రస్తావించిన సంఘటనను మనము చరిత్ర పుస్తకాలలో చదువుతుంటాము, వింటుంటాము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనస్ఫూర్తిగా, మనోరంజకముగా తెలిపిన విధానమును చూసినచో వారికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానం మనపై బహిర్గతమవుతుంది. ఈ మాధ్యమం ద్వారనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన అల్లాహ్ తాలా యొక్క అభిమానపు మార్గాలు మనకు కనబడు తుంటాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి: ".నేను ఎల్లప్పుడు ఆశ్చర్యకర దృష్టితో చూచెదను, అది ఏమనగా, ఈ అరబీ ప్రవక్త, ఇతడి నామము ముహమ్మద్, (అతనికి వేల వేల అనుగ్రహములు మరియు శాంతులు చేరునుగాకా!). ఇతడు ఎంతటి ఉన్నత స్థానము గల ప్రవక్త, ఇతని ఉన్నత స్థానము యొక్క అంతము తెలియడం లేదు. మరియు అతని పవిత్ర స్వభావమును అంచనా వేయడం మానవునికి సాధ్యం కాని పని. విచారించదగిన విషయమేమనగా అతడిని గుర్తించవలసినట్లు గుర్తించలేదు. ప్రపంచములో కనుమరుగైన ఏకేశ్వర ఆరాధనను ఆ వీరుడొక్కడే తిరిగి ప్రపంచమునకు తీసుకవచ్చెను. అతడు దేవుడుని ప్రేమించవలసినంతగా ప్రేమించాడు. మరియు అతడు మానవజాతి పట్ల చూపిన ఉన్నతమైన సానుభూతికి అతడి ప్రాణము కరిగి పోయింది." (ఈ రెండు ప్రత్యేకతలు. దేవున్ని ప్రేమించడం, మానవజాతి పట్ల సానుభూతి చూపడంలో తమను తాము అర్పించుకున్నారు) " అందువలనే అతడి హృదయ ఆంతర్యమును తెలిసిన దేవుడు అతడిని ప్రవక్తలందరిపై మరియు పూర్వీకులపై చివరి వారిపై ఔనత్యమును ప్రసాదించాడు. అతని ఆశయాలను అతని జీవితంలోనే నెరవేర్చాడు. అనుగ్రహాలన్నింటికి అతడు ఒక్కడే మూలం, అతని ఔనత్యమును స్వీకరించకుండా ఏదేని ప్రత్యేకతను ప్రకటించు కొనువాడు మానవుడు కాడు, షైతాను వారసుడు. ఎందుకనగా అనుగ్రహపు తాళం చెవులన్ని అతనికే ఇవ్వబడినవి. అన్ని విజ్ఞతల సంపదంతయు అతనికే అప్పగించబడినది. అతని మాధ్యమం ద్వారా పొందని వాడు శాశ్వత దురదృష్టవంతుడు. నేను ఎంతటి వాడను, నా స్థాయి ఏమిటి?. స్వచ్ఛమైన ఏకేశ్వర ఆరాధనను ఆ ప్రవక్త నుండే పొందామని ప్రకటించుకొననిచో మేము అట్టి వరముకు కృతఘ్నులమగుదుము. ఆ సంపూర్ణ ప్రవక్త ద్వార మరియు వారి తేజోవంతమైన వెలుగు ద్వారనే నేను జీవమున్న దైవపు ఆనవాళ్ళను దర్శించాము. అదే విధముగా దేవుని సంభాషణలు, దైవవాణుల ద్వారా ప్రతి రోజు దేవుని ముఖమును వీక్షించు భాగ్యము కూడ నాకు ఈ వైభవోపేతమైన ప్రవక్త ద్వారనే లభించినది. ఆ ఆధ్యాత్మిక మార్గదర్శకుని కాంతులు సూర్యుని కిరణాల వలే మాపై పడుచున్నవి. వారికి అనుకూలముగా నిలిచినంత వరకే మనము వారి కాంతులతో ప్రయోజనం పొందగలము. "

(హఖీఖతుల్ వహీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 22, పుట 118-119)

కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలనే మనము స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసానపు విజ్ఞానమును పొందగలము. వారి (స) సాంప్రదాయమును అనుసరించడం వలనే మనము అల్లాహ్ తాలా వరకు చేరుకోగలము. ఈ ప్రాథమిక సూత్రాలే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనకు మూలాధారములు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఆరాధనల ప్రామాణికముల స్థాయిని గూర్చి తెల్పుచు హజ్రత్ ఆయిషా (ర) ఇట్లు తెల్పిరి: " వారు (స) సల్పె తహజ్జుద్ నమాజ్ వాస్తవికతను ఇలా వివరించిరి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 11 రకాతుల కన్న ఎక్కువగా తహజ్జుద్ నమాజ్ సల్పేవారు కాదు. కాని వారి నమాజ్ ఎంతో మధురముగా, భావరక్తిగా, దీర్ఘమైనవిగా ఉండేవి, వాటి మాధుర్యత, భావరక్తి, దీర్ఘత వర్ణణాతీతం. "

(సహీ బుఖారి, కితాబుల్ తహజ్జుద్, బాబ్ ఖియామ్ అన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం బిల్లైలి ఫి రమజాన్, హదీస్ 1147).

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా ప్రస్తావన గలదు. నమాజ్ సల్పుచున్నప్పుడు ఒక అనుచరుడు వారిని పరిశీలనతో చూసెను. అనగా హుజూర్ (స) ఏకాంతంలో ఒంటరిగా నఫిల్ నమాజ్ సల్పుచుండిరి. వారికి కనిపించిన దృశ్యం ఏమనగా, వారు ఎంతో ఆవేదన భరితంగా సల్పుచున్న ఆ సమయంలో వారి (స) చాతి నుండి విసురురాయి విసిరిన శబ్దం వలె ఒక శబ్దం వినిపించసాగెను. ( సునన్ అబీ దావూద్, కితాబు స్వలాత్ బాబ్ అల్ బకా ఫిస్సలాత్ హదీస్ 904). మరొక ఉల్లేఖనంలో కూరలు వండే పెద్ద పాత్రలో నీళ్ళు మసలుచున్న శబ్దం వచ్చినట్లు పేర్కొనబడెను.

(సునన్ నిసాయి, కితాబు స్సహు బాబ్ అల్ బకా ఫిస్సలాత్‌హదీస్ 1215).

మరి కొన్ని ఉల్లేఖనాలలో ప్రస్తావించబడిన విషయమేమనగా, కొన్ని సందర్భాలలో నమాజ్ కోసం ఎంతగా నిలబడేవారనగా, వారి (స) పాదాలు వాచిపోయేవి. వేడి వలన వారి (స) పాదాల క్రింది భాగంలో పగుల్లు వచ్చేవి. హజ్రత్ ఆయిషా (ర) ఇలా తెల్పిరి: ఒక సారి నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మీరు ఇంత ఆవేదనతో ఎందుకు నమాజ్‌లు సల్పుచున్నారు?. మీ పూర్వపు మరియు మిగిలిన జీవితపు పొరపాట్లన్నియు క్షమించానని అల్లాహ్ తాలా తెల్పినాడు కదా! అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) అఫలా ఉహిబ్బు అన్ అకూన అబ్దన్ షకూర అనగా అల్లాహ్ కృతజ్ఞుడిని కావాలని నేను కోరుకోకూడదా? అని సమాధానం ఇచ్చిరి.

( సహి బుఖారి, కితాబ్ తఫ్సీరుల్ ఖుర్ఆన్ బాబ్ యఘ్‌ఫిరు లక అల్లాహ్ మా తకద్దమ మిన్ జమ్‌బిక.. హదీస్ సంఖ్య 4837).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరాధనల ఈ ప్రామాణికము అనుచర వర్గీయులలో కల్పించిన విప్లవమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " నేను ఎంతో గర్వముగా తెల్పుచున్నాను. ఎంతటి బద్ధ శత్రువైనను, అతడు క్రైస్తవుడైనను, లేదా ఆర్యుడు అయినను అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు ముందుగల అరబ్ పరిస్థితులను మరియు వారు (స) అవతరించిన తరువాత వారి బోధనలు, వారి శిక్షణ వలన వచ్చిన మార్పులను క్షుణ్ణముగా పరిశీలించినచో నిర్మోహమాటంగా వారి సత్యతకు సాక్ష్యమిచ్చెదరు. అరబ్ పూర్వపు స్థితిగతులను వర్ణించుతూ ( వారు (స) ను విశ్వసించు అరబ్ ప్రజల పూర్వ స్థితులను ఈ విధముగా వివరించెను) పవిత్ర ఖుర్ఆన్ **వయాకులూన కమా తకులూల్ అన్‌ఆమ్** (ముహమ్మద్ : 13) అని తెలుపెను. (అనగా, పశువులు గడ్డి మేసినట్లుగా వారు కూడ తిండి తినే వారు. వారి దుస్థితి పశువులను పోలి ఉండెను.) ఇది వారి అవిశ్వాస కాలపు స్థితి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిశుద్ధ ప్రభావం వలన వారిలో కల్గిన మార్పులను ప్రస్తావిస్తూ మరల పవిత్ర ఖుర్ఆన్ **యబీతూన లి రబ్బిహిం సుజ్జదన్ వఖియామా** ( అల్ ఫుర్ఖాన్ : 65) అని వర్ణించెను. అనగా వారు తమ సృష్టికర్త ముందు సజ్దాలు, ఖయామ్‌లు చేస్తూ రాత్రులు గడిపేవారు. " మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి: " అరబ్ జంతు స్వభావం గల వారిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన మార్పును, వారు పడిపోతున్న బొందలో నుండి కాపాడి వారిని చేర్చిన ఎంతో ఉన్నత శిఖర స్థాయి వంటి పరిస్థితులన్నింటి క్షుణ్ణముగా పరిశీలించినచో వారు తీసుకవచ్చిన విప్లవం ఎంతో అమోఘమైనదని, అసాధారణమైనదని నిర్మొహమాటముగా మానవుడు రోదించును." మరల వారిట్లు తెల్పిరి: " ప్రపంచములోని ఏ చరిత్రలో, ఏ జాతిలో ఇలాంటి విప్లవం మనకు కనిపించదు. ఇది కేవలం కథ కాదు, ఇవి సత్యసంఘటనలు, ఈ సత్యతను ఒక యుగం వారు స్వీకరించిరి".

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 144-145, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

కావున పూర్వీకుల అడుగుజాడలో నడవవలసిన ఈ చివరి కాలపు సమాజ సభ్యుల బాధ్యత ఏమనగా, ఏ ఆదర్శమును అనుసరిస్తూ అనుచర వర్గీయులు ఆరాధనలలో ఉన్నత ప్రామాణిక స్థాయిలను నెలకొల్పినారో, ఆ ఉన్నత

ప్రొ।। ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ప్రామాణికమును కూడ మనము మన ప్రార్థనలో నెలకొల్పవలెను. అంతేగాని కేవలం ప్రాపంచిక వ్యవహారములకే పరిమితమై పోకూడదు. ఉపశాఖల వారు, జమాఅత్ నిర్వహణ అధికారులు మన సభ్యులు ఇంత శాతంలో నమాజ్‌లు సల్పుచున్నారని నివేధికలు సమర్పిస్తుంటారు. 40%, 50%,60% ఇలా . ప్రజలను 100% ఆరాధకులుగా తీర్చిదిద్దనంత వరకు మనము విశ్రాంతి తీసుకోకూడదు. ఈ విషయ్లుఓ కేవలం వ్యవస్థాపకులే కాకుండా ప్రతి ఒక్కరు నేను ఏ స్థాయిలో ఉన్నాను అని పరిశీలించుకోవాలి.

మరల నీతి, నిజాయితిల విషయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆదర్శం ఎలా ఉన్నదో, వారి (స) బద్ధ శత్రువైన నజర్ బిన్ హారిస్ సాక్ష్యమును ఒక్కసారి ఆలకించండి. ఒకసారి ఖురైష్ నాయకులందరు ఏకమైనారు, వారిలో అబూజహల్ మరియు నజర్ బిన్ హారిస్ కూడ ఉండెను. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి పిచ్చివాడని, అసత్యకోరుడని ప్రచారం చేద్దామని ఏవరైన ఒకరు లేచి నిలబడి సూచించినచో వెంటనే నజర్ బిన్ హారిస్ నిలబడి ఓ ఖురైస్ నాయకులారా! మీరు ఎలాంటి పన్నాగం పన్నలేనటువంటి ఒక క్లిష్టమైన సమస్య మీకు వచ్చిపడింది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీలోనే యవ్వనంను గడిపెను. మీ అందరికి ఎంతో ఇష్టమైనవారు, అందరికన్న ఎక్కువగా సత్యమును పలుకువారు, మీ అందరిలో వారు ఒక్కరే న్యాసవంతుడు, కాని మీరు ఇప్పుడు అతని గూర్చి మాంత్రికునిగా ప్రచారం చేయాలని నిశ్చయించుకున్నారు. కాని వారిలో అలాంటి ఏ లక్షణము మనకు కనిపించడం లేదు, మనము కూడ ఎంతో మంది మాంత్రికులను చూశాము. అతను ఒక జోతిష్యుడని ప్రచారం చేయాలనుకుంటున్నారు, కాని మనము కూడ ఎంతో మంది జోతిష్యులను చూశాము. వారు జోతిష్యుడు ఏ మాత్రము కాదు. వారిని ఒక కవిగా ప్రచారం చేయాలనుకున్నారు. కాని మనము ఎంతో మంది కవులను చూశాము, వారిలో కవి లక్షణాలు ఒక్కటి కూడ లేవు. వారిని పిచ్చివారని ప్రచారం చేయాలనుకున్నారు, కాని వారిలో ఏ ఒక్క పిచ్చి లక్షణము కనిపించడం లేదు. ఓ ఖురైష్ నాయకులారా! మరొక్క సారి ఆలోచించండి. మీ ముందుర ఒక క్లిష్టమైన సమస్య గలదు.

(సీరత్ ఇబ్నే హస్సామ్, సంపుటి 1, పుట 192. బాబ్ ఉత్బా బిన్ రబీయతు యఫాఉజు ౹రసూలు (స) ప్రచురణ, దారుల్ కుతుబుల్ అరబి బెహ్‌రూత్ 2008).

ఆ తరువాత అబూజహల్ కూడ వారు సత్యవంతులు అనగా సత్యం పలుకేవారు కాదని ఎన్నడు ప్రచారం చేయలేదు. అతడు కేవలం " నేను మీరు(స) అసత్యవంతులని ప్రచారం చేయడం లేదు కాని, మీరు తీసుకవ చ్చిన బోధనలు సత్యమైనవి కావని ఎందుకనగా మీరు మా విగ్రహాలను దూషిస్తున్నారు" అని తెలుపెను. (సునన్ తిర్మిజి, అబువాబ్ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, బాబ్ వ మిన్ సూరత్ అల్ అన్‌ఆమ్, హదీస్ 3064) అబుసుఫియాన్ కూడ హరికిల్ సమక్షంలో " వారు (స) ఏనాడు అసత్యము పలుకలేదు. ఎల్లప్పుడు సత్యమును పలుకవలెనని ప్రోత్సహించేవారు" అని స్వీకరించిరి. ( సహీ బుఖారి, కితాబ్ బద ఉల్ వహి, బాబ్ కైఫ కాన బద ఉల్ వహి ఇల౹రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 2485).

కావున నేడు కూడ వారి (స) బోధనల, ఆచరణల సత్యత యొక్క ఉన్నత ప్రామాణికములు ముస్లిమేతరులను కూడ ఇస్లాంనకు అతి సమీపంనకు తీసుకవచ్చుటకు దోహదపడుచున్నాయి. అంతేగాని అసత్యము, అబద్దము, మోసం ఇవి ఇస్లాంకు వ్యతిరేకముగా ద్వేషమును పెంచుటకు కారణమగును కాని, ఇస్లాంకు సమీపంనకు తీసుకవచ్చుటకు అనుకూలించవు. ఈ ప్రాపంచిక విషయాలు మరియు తమ అధికారమును నిలుపుకోవడం కోసం చేయు ప్రయత్నాలు, పేరు గాంచిన ఉలమాలు తమ గద్దెలను కాపాడుకోవడం కోసం చేయు అసత్య ప్రసంగాల వలన ఏనాడు ఇస్లాం యొక్క ఘనత కీర్తించబడదు. అందుకే ఆс హ౹జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును అనుసరిస్తూ అహ్మదీయులు తమ సత్య ప్రామాణికమును పెంచుకొనుటకు ఎల్లప్పుడు ప్రయత్నించాలి. దాని ఫలితముగా ఇస్లాం సుందరమైన బోధనలను వ్యాపింపజేయుటలో సౌలభ్యం ఏర్పడుతుంది. ప్రచార నిర్వాహణకు వాక్కులు, ఆచరణలు ఒకే విధముగా ఉండాలి. ఒకవేళ ఆచరణలో నిజాయితి లేనిచో ప్రజలు ధార్మిక బోధనలను అసత్యవంతమైనవిగానే భావించెదరు. దేవుని ఉనికి నిత్యసత్యం. ఇస్లాం ధర్మము సత్య ధర్మము. నేడు ఆ సత్యాన్ని నిజాయితితో వ్యాపింపజేయడం మనందరి బాధ్యత.

హ౹జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: " ఇస్లాం ధర్మమునకు కొన్ని సంవత్సారల పూర్వం ధర్మాలన్ని తమ ఉనికిని కోల్పోయాయని, ఆధ్యాత్మికతను పోగోట్టుకున్నాయని వివేకవంతుడైన ప్రతి ఒక్కరు స్వీకరించవలసి ఉండును. కావున మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యాన్ని వ్యాపింపజేయుటకు ఒక గొప్ప యుగ పురుషునిగా నిలిచెను. వారు (స) కనుమరుగైన సత్యాన్ని మరల ప్రపంచములో స్థిరపర్చిరి. ఈ ఘన కార్య నిర్వాహణకు మన ప్రవక్త వలే మరే ప్రవక్త కృషిచేయలేదు. వారు (స) ప్రపంచమంతటిని ఒక అంధాకార కూపంగా పొందిరి. కాని వారి అవతరణతో ఆ అంధాకార ప్రపంచమును, తేజోవంతమైన ప్రపంచముగా తీర్చిదిద్దిరి. ఏ జాతిలో వారు అవతరించారో, ఆ జాతి ప్రజలందరు అన్యారాధనలను వీడి, ఏకేశ్వరోపాసానంను అనుసరించనంత వరకు వారు (స) పరమపదించలేదు. కేవలం ఏకేశ్వరోపాసానమే గాకా, వారు విశ్వాస స్థాయిలో ఉన్నత ప్రమాణికమును కూడ స్థిరపర్చుకొనిరి. అంతేగాకా ప్రపంచములో అందుకు ఉదాహరణ ఎక్కడ కనిపించని విధముగా వారి ప్రతి పని నిజాయితిగా, నమ్మకముగా, విశ్వాసభరితముగా ఉండేది. ఇంతటి విజయోత్సహం, సాఫల్యం కేవలం ఆс హ౹జత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కాకుండా మరే ప్రవక్తకు పొందుటకు సాధ్యము కాలేదు. ప్రపంచము ఒక గాఢమైన అంధాకారములో మునిగిపోయి, ఒక గొప్ప సంస్కర్తను ఆకాంక్షిస్తున్న సమయంలో ఆс హ౹జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించారని మరియు వారి ప్రవక్తుత్వం సత్యమైనదని చాటి చెప్పుటకు ఈ మార్పే అతి పెద్ద ఆధారము. మరల లక్షల కొలది జనం అన్యారాధనను వీడి ఏకేశ్వరోపాసానమును అనుసరిస్తున్న సమయంలో వారు (స) ఈ ప్రపంచము నుండి పరలోకమునకు ప్రయాణించిరి. వారు (స) ఒక జంతుస్వభావం కల్గినటువంటి, చెడు లక్షణాలు కల్గినటు వంటి జాతికి మానవత్వపు పాఠాలు నేర్పించిరి. మరొక మాటలో చెప్పదలచినచో వారు (స) పశువులను మనషులుగా తీర్చిదిద్దిరి, ఆ తరువాత మానవ స్థాయి నుండి వారిని వివేకవంతులుగా తీర్చిదిద్దిరి, ఆ తరువాత విజ్ఞానుల స్థాయి నుండి దైవజనుల స్థాయికి తీర్చిదిద్దిరి. ఆ తరువాత ఆధ్యాత్మిక వాస్తవికతను వారి ఆత్మలో అంతర్లీనం చేసిరి. ఆ తరువాత సత్యవంతుడైన దైవంతో వారి అనుబంధమును పెంచెను. వాస్తవానికి ఇంతటి సంపూర్ణ సంస్కరణ కేవలం వారి ఒక్కరితోనే సాధ్యమైనది. "

(లెఖ్చర్ సయాల్కోట్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 206-207).

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

కావున ఒకవేళ మనము స్వచ్ఛమైన ముసల్మానులము అనిపించుకోవాలన్న, స్వచ్ఛమైన దేవునితో సత్సంబంధాలు ఏర్పర్చుకోవాలన్న మన సత్యత యొక్క ప్రామాణికమును పెంచుకోవడానికి తప్పకుండ ప్రయత్నించవలసి ఉంటుంది. ఒకవేళ నేటి కాలంలో ఈ ప్రామాణికపు హక్కును నెరవేర్చేవారు ఎవరైన ఉన్నారా? అని చూసినచో అది కేవలం అహ్మదీయులు నెరవేర్చగలరు. ఎందుకనగా వారు ఈ కాలపు ఇమాంతో మేము ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదమని వాగ్దానము చేశారు. కావున దానిని కేవలం వాగ్దానముగానే ఉంచకుండా, ప్రతి అహ్మదీయుని ఆచరణలు వారివాగ్దానమునకు సాక్ష్యమిచ్చునట్లుగా ఉండాలి. అప్పుడే వాగ్దానమును నెరవేర్చిన వారగుదురు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరొక గొప్ప సద్గుణము వినయం, వినమ్రత. మరో మాటలో చెప్పాలంటే వారి ఈ సులక్షణం తమ విశిష్టత అంచుల వరకు చేరుకున్నది. వారి (స) వినయం, వినమ్రతను గూర్చి తెల్పుచూ హజ్రత్ ఆయిషా (ర) ఇలా తెల్పిరి: అనుచర వర్గీయులు గాని, వంశస్థులు గాని, కుటుంబసభ్యులు గాని హుజూర్ (స) ను పిలువగా వెంటనే వారు (స) లబ్బేయిక్ అని సమాధానం ఇవ్వకుండా నేను ఎన్నడు చూడలేదు. మరల హజ్రత్ ఆయిషా (ర) ఇలా తెల్పిరి: ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో వారి (స) ని గూర్చి **ఇన్నక ల అలా ఖుల్కిన్ అజీం** (అల్ ఖలం: 5) అనగా నీవు విశిష్ట లక్షణాలను కల్గి ఉన్నావని తెలియజేసినాడు.

(తఫ్సీర్ దుర్రే మన్సూర్ సంపుటి 8, పుట 226, అల్ ఖలం అధ్యాయము, వివరణ ఇన్నక ల అలా ఖుల్కిన్ అజీం, ప్రచురణ దారుల్ హయా అత్తరాసుల్ అరబి, బైరూత్ 2001).

హజ్రత్ అలి (ర) ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరినైన చూడదలచినచో హుజూర్ (స) వారి వైపు పూర్తిగా తిరిగి చూసేవారు. చూపులు ఎల్లప్పుడు క్రిందికి ఉండేవి. అధిక శాతం నేలపైనే చూపులు ఉన్నట్లుగా గోచరించును. తమను కలుసేవారందరికి సలాం తెల్పుటలో ముందుండే వారు. (అష్షమాయిల్ అల్ ముహమ్మదియ్య అల్ ఇమాం తిర్మిజి, బాబ్ మా జాఅ ఫి ఖుల్కి రసూలుల్లాహ్ (స) పుట 38, హదీస్ 8, ప్రచురణ అల్ మక్తబతుల్ అత్తిజారియత ముస్తఫా అహ్మద్ అల్ బాజ్ మక్కా 1993) హుజూర్ (స) ఇట్లు తెల్పిరి: నేనే ఆదామ్ సంతానానికి నాయకుడిని, కాని ఇందులో గర్వించదగిన విషయం ఏమి లేదు. ప్రళయ దినమున అందరి కన్న ముందు నేనే సిఫారిస్సు చేయువాడను. అందరికన్న ముందు సిఫారిస్సు ఆమోదించబడుటలో కూడ నేను ప్రథముడిని. అయినా కూడ ఇందులో గర్వించదగిన విషయం ఏమిలేదు. ప్రళయ దినమున సంకీర్తనల జండా నా చేతిలోనే ఉండును. అయిన కూడ ఇందులో గర్వించదగిన విషయం ఏమిలేదు. (సునన్ ఇబ్నే మాజా, కితాబుజ్జుహద్, బాబ్ జికర్ అష్షిఫాఅత్, హదీస్ 4308) ఇది వినమ్రత లక్షణం, ఈ లక్షణం వారి (స) మాటలలో, వారి (స) ఆచరణలో మనము కనిపిస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: " అనవసరపు గొప్పల నుండి, పోగరు నుండి ,పొగడ్తల నుండి దూరముండ వలెను. వినయం, వినమ్రతలను అలవర్చుకోవలెను. చూడండి! వాస్తవానికి అందరి కన్న గౌరవనీయులైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వినయంను, వినమ్రతలను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనడం జరిగింది. ఒక అంధుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిధిలో పవిత్ర ఖుర్ఆన్ నేర్చుకునే వాడు, ఒకరోజు హుజూర్ (స) సన్నిధికి అనుకోకుండా కొంతమంది మక్కా నాయకులు, ఇతర పట్టణాల ప్రముఖులు సమావేశమైనారు. అందువలన హుజూర్ (స) వారితో ముచ్చటించడంలో నిమగ్నమైపోయారు. మాటలలో పడిపోవడం వలన కొంత సమయం తరువాత ఆ అంధుడు అక్కడి నుండి లేచి వెళ్ళిపోయెను. ఇదొక సాధారణ విషయం. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఒక భాగం (సూరాను) ను అవతరింప జేశాడు. అందువలన హుజూర్ (స) ఆ అంధుని ఇంటికి వెళ్ళి, అతనిని తన వెంట తీసుకవచ్చి, తన శుభప్రదమైన దుప్పటిలో కూర్చుండ బెట్టుకొనిరి. "

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి: " వాస్తవమేమనగా, ఎవరి హృదయంలో దేవుని వైభవం ఉండునో, వారు తప్పకుండా వినయం, వినమ్రతను అలవర్చుకుంటారు. ఎందుకనగా వారు దేవుని అద్వితీయ లక్షణంతో భయభ్రాంతులకు గురి అవుతారు." మరల వారిట్లు తెల్పిరి: " అల్లాహ్ తాలా ఏ విధముగా అనుగ్రహించునో, అదే విధముగా ఆగ్రహించును. ఒకవేళ ఏదేని విషయము వలన అల్లాహ్ ఆగ్రహము చెందినచో ఒక్క క్షణంలోనే సర్వం నాశనమగును. అందుకే ఈ విషయాలను గుర్తుంచుకోవాలి, వాటిపై శ్రద్ధను కనబర్చాలి, వాటిని ఆచరించుటకు ప్రయత్నించాలి. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 343-344, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

హుజూర్ (స) జీవిత చరిత్ర, వారి ఆదర్శ వంతమైన జీవన విధానపు వ్యాసం అంతమయ్యే అంశం కాదు. వారి ప్రతి లక్షణం ఒక విశిష్టతను కల్గి ఉన్నది. అలా ఎందుకు ఉండదు. వారు (స) ఒక గొప్ప పండితులు, సులక్షణ ప్రబోధకులు, ఒకవేళ ఏ దుష్టుడైనను వారి(స) వద్దకు వచ్చినను, అట్టి దుష్టుడితో కూడ వారు (స) మర్యాదగా వ్యవహరించెదరు. అందుకే హజ్రత్ ఆయిషా (ర) ఇలా తెల్పిరి: ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొనుటకు అనుమతిని కోరెను. హుజూర్ (స) అతనిని చూసి ఈ వ్యక్తి తన కుటుంబములో చాలా చెడ్డ వ్యక్తి, అనగా ఒక సోదరునిగా తన ఇతర సోదరులతో చక్కగా వ్యవహరించేవాడు కాదు. అంతేగాకా తన కుటుంబానికి చాలా చెడ్డ కుమారుడు. అతడు వచ్చి కూర్చున్నప్పుడు అతడు చెడ్డ సోదరుడైనను, చెడ్డ కుమారుడైనను, చెడు లక్షణాలు అతనిలో అధికముగా ఉన్నను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశాల హృదయంతో, ఎంతో ఉత్సాహముగా అతనితో సంభాషించెను. అతడు వెళ్ళి పోయిన తరువాత హజ్రత్ ఆయిషా (ర) " : ఓ అల్లాహ్ ప్రవక్త! మీరు అతనని చూసిన వెంటనే అతనిలో ఫలాన ఫలాన చెడు లక్షణాలు గలవని తెల్పినారు, కాని అతనితో ముచ్చటించునప్పుడు మాత్రం ఎంతో సోదరభావంతో, ఉత్సాహంతో ముచ్చటించారు" అని విన్నవించుకోగా, అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "ఆయిషా! నేను దూషించడంను ఎప్పుడైన చూశావా?, ఎవరిని చూసి ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యి వారిని కలుసుకోవడంను వీడునో అట్టి వ్యక్తియే నిశ్చయముగా ప్రళయ దినమున అందరి కన్న చెడ్డవాడుగా గుర్తింపబడును. " అని సమాధానం ఇచ్చిరి. "

(సహీ బుఖారి, కితాబుల్ అదబ్, బాబ్ లమ్ యకున్ అన్నబియ్యు ఫహిషా వలా ముత ఫహిషా, హదీస్ సంఖ్య 6032)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక సందర్భములో "ఓ రసూలుల్లాహ్ నేను మంచి చేస్తున్నానా? చెడు చేస్తున్నానా? అని నేను ఎలా తెలుసుకునేది? అని ప్రశ్నించగా," హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " నీవు మంచి వాడవని నీ పొరుగు వారు నీ గూర్చి ముచ్చటించినప్పుడు నీవు మంచి చేస్తున్నావని, నీవు చెడ్డవాడివని నీ పొరుగు వారు నీ గూర్చి ముచ్చటించినప్పుడు నీవు చెడుగా వ్యవహరిస్తున్నావని గుర్తించుము " అని సమాధానం ఇచ్చిరి.

(సునన్ ఇబ్నే మాజా, కితాబుజ్జుహద్, బాబ్ అస్సనా ఉల్ హుస్న్, హదీస్ 4223).

కావున తమ గుణగణాలను ఎల్లప్పుడు చక్కగా ఉంచుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ఇదే ఒక అహ్మదీయుని విశిష్టత కావలెను. నేడు ముసల్మానులలో అలజడులు, అరాచకాలు నెలకొనుటకు కారణం కూడ సుగుణాల ప్రామాణికము






దిగజారిపోవడమే. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శమును ప్రజలు మరచిపోయారు. వాగ్దానాలను కేవలం మాటలకే పరిమితం చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ఆదర్శమును గూర్చి తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని విషయాలలో సంపూర్ణులు. హుజూర్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితమును ఒక్కసారి పరిశీలించండి. వారు మహిళలతో ఏ విధముగా వ్యవహరించేవారో తెలుస్తుంది " మరల ఇట్లనిరి: " మహిళలతో పోట్లాడు వారు నా దృష్టిలో పిరికిపందలు, పురుషలక్షణ రహితులు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితమును ఆధ్యాయణం చేసినచో వారు ఎంతటి సులక్షణులో మనకు తెలుస్తుంది. వారు ఎంతో ప్రభావశీలురైనను, ఎవరైన బలహీన మహిళ వారికి ఏదేని పనిని అప్పగించినచో వారు అనుమతినిచ్చేంత వరకు వారు (స) అక్కడి నుండి వెళ్ళేవారు కాదు. హుజూర్ (స) స్వయముగా సరుకులు తీసుకవచ్చేవారు, ఒకసారి వారు కొన్ని సరుకులను కొనుగోలు చేసి వస్తుండగా ఒక అనుచరుడు " హుజూర్ ఆ సరుకులు నాకు ఇవ్వండి" అని అడుగగా, " ఎవరి వస్తువులను వారే మోసుకరావలెను" సమాధానం ఇచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లనిరి: " ఈ సంఘటణతో వారు(స) కర్రల కట్టను కూడ తమ నెత్తిపై తీసుకవచ్చేవారని భావించకూడదు" మరల ఇట్లనిరి: " ఇలాంటి సంఘటణలతో వారి సహజత్వం, గొప్పతనం, వారి అసాధారణ సులక్షణాలను గూర్చి మనకు తెలుస్తుంది. " (మల్ఫూజాత్, సంపుటి 4, పుట 44-45, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: " మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంను ఆధ్యాయణం చేసినచో వారి 13 సంవత్సరాల ప్రవక్తృత్వపు జీవితం కష్టాలలో, బాధలలో గడిచినట్లుగానే మనకు కనిపిస్తుంది. కేవలం 10 సంవత్సరాల ప్రవక్తృత్వపు జీవితమే అధికారికముగా, ప్రభావశీలురుగా, రాజ్యాధికారిగా గడిచింది. వారి(స) కి వ్యతిరకముగా ముందుగా తమ జాతి ప్రజలు, ఆ తరువాత యూదులు, ఆ తరువాత క్రైస్తవులు, ఆ తరువాత అన్యారాధులు, ఆ తరువాత జోతిష్యవర్గీయులు మొ॥ వారు నిలిచిరి. ఆయా వర్గాల పని ఏమిటి? కేవలం విగ్రహారాధనలు చేయడం. వారి స్వచ్ఛమైన దేవుని అభిమతంనకు భిన్నముగా పటిష్టమైన అభిమానముగా ఆయా వర్గీయుల హృదయాలలో గూడుకట్టుక పోయినది. తమ విగ్రహాలకు భంగం చేకూరే ఏ పనిని వారు చేసేవారు కాదు. ప్రతి రోజు ఐదు పూటల నుండి ఏడు పూటల వరకు, కొన్ని సందర్భాలలో మంచినీటికి బదులుగా కూడ మద్యపానమునే సేవించేవారు. మోసమును వారు తమ జన్మ లక్షణముగా భావించేవారు. హత్యలు చేయడమనగా వారి దృష్టిలో ముల్లంగి, క్యారెట్‌లను కోసివేయడంలా భావించేవారు. ఒక రకముగా చెప్పదలచినచో ప్రపంచములో గల ఇతర జాతుల దుష్కార్యాలన్ని, దురాచకాలన్నియు కేవలం వారికే వారసత్వంగా వచ్చినట్లుగా కనిపించేవి. అలాంటి జాతిని హుజూర్ (స) సంస్కరించి, చక్కదిద్దు కార్యమును చేపట్టిరి. అలాంటి సమయంలో వారి (స) పై అనుకోకుండా నిస్సహాయ, నిరాధార కాలము వచ్చింది. కొన్ని సమయాలలో వారికి అన్నపానియాలు లభించేవి, మరి కొన్ని సమయాలలో వారు ఆకలి దప్పికలతోనే పడుకుండేవారు. వారి (స) వెంట ఉన్నవారిని ప్రతి రోజు ఏదో విధముగా చిత్రహింసలకు గురి చేసేవారు." ( అనగా, మక్కాలో చాలా ఇబ్బందికర పరిస్థితులు నెలకొనేవి, ఆకలి దప్పికలతో ఉండేవారు, అనుచరులైన ముసల్మానులను ప్రతి రోజు చిత్రహింసలకు గురి చేసేవారు.) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: " నిస్సహాయులుగా, నిరాధారులుగా, అటు నుండి ఇటు, ఇటు నుండి అటు తిరుగేవారు, స్వస్థలము నుండి వలసవెళ్ళిరి. " మరల ఇట్లనిరి: " ఆ తరువాత రెండవ కాలం ( ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు) వచ్చినది. అరబ్ ద్వీపమంతయు వారి (స) ఆధినములోకి వచ్చినది. వారి(స) ను ధిక్కరించు స్వరము ఎవరికి లేకుండెను. వారి (స) కి ఎంతటి సర్వాధికారము, ఎంతటి వైభవము లభించినదనగా, ఒకవేళ వారు కోరుకున్నచో అరబ్ ప్రజలందరిని హతమార్చ దలచినను అడిగే వారే లేకుండిరి. ఒక మనోవాంచ కల్గిన రాజుకు తనకు జరిగిన అవమానంనకు ప్రతీకారం తీర్చుకొనుటకు ఇదోక చక్కటి అవకాశం. " (గతంలో వారిపై దౌర్జన్యాలు జరిగినందున) "కాని హుజూర్ (స) మక్కాపై విజయం సాధించినను వారు **లా తస్‌రీబా అలైకుమ్ అల్ యౌమ్** అని ప్రకటించి అందరిని క్షమించిరి. మొత్తానికి వారికి లభించిన రెండు వివిధ కాలాలను క్షుణ్ణముగా పరిశీలించినచో వారిలో ఎలాంటి ఉద్రేకం, ప్రతీకార చర్యను ప్రోత్సహించు ఏ లక్షణం మనకు ఎక్కడ కనిపించదు. పైగా ఆ రెండు కాలాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అర్థం చేసుకొనుటకు, వారి ఔధార్యమును గ్రహించుటకు ఒక చక్కని అవకాశంను కల్పించును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సులక్షణాలన్నింటిని అనగా వారి (స) సహనం, నిశ్చలత్వం, క్షమాగుణం, దయాగుణం, మన్నింపు లక్షణం, వీరత్వం, కటాక్షం, శ్రమాగుణం మొ॥నవి అన్ని విధాలుగా పరీక్షించడం జరిగింది. వారి (స) సులక్షణాలన్ని ప్రదర్శించబడ్డాయి, కాని వాటిలో ఏ ఒక్కటి కూడ అసంపూర్ణముగా కనిపించలేదు."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 195-196, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

నేడు (12 రబిఉల్ అవ్వల్ అనే ఈరోజు) ఒకవేళ ఆనందమును పంచుకోవలసి ఉన్నచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శంను అనుసరిస్తూ తమ ఆరాధనల ప్రామాణికమును వృద్ధి చేసుకుంటూ, ఏకేశ్వర ఆరాధనపై పూర్తి నమ్మకం ఏర్పర్చుకొంటూ, తమ ఉన్నత సుగుణాల ప్రామాణికమును కూడ పెంచుకుంటూ ఆనందమును జరుపుకోవచ్చును. ఒకవేళ ఈ మార్పులేనిచో మనలో మరియు అహ్మదియేతరులలో ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ఒకవేళ మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శమును అనుసరించనిచో, నామమాత్రపు ఉలమాలు, తాత్కాలిక నాయకులను అనుసరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కల్గించే వారికి మరియు మనకు ఎలాంటి వ్యత్యాసం ఉండదు. మనము ప్రతి పనిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంను ఆదర్శముగా తీసుకోవడమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేయుట యొక్క ముఖ్య లక్ష్యం. అల్లాహ్ మనందరికి ఇందుకు తగిన అనుగ్రహమును ప్రసాధించును గాకా! (ఆమీన్).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నత స్థాయిని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: "మానవులందరిలో శ్రేష్టుడు, సంపూర్ణ మానవుడు, పరిపూర్ణ ప్రవక్తృత్వం గలవారు, అనంత శుభములతో అవతరించిరి. వారి అవతరణతో బహిర్గతమైన ఆధ్యాత్మిక జీవనం, విప్లవం వలన ప్రపంచములోనే మొదటి ప్రళయ దినము బహిర్గతమైనది. వారి అవతరణతో మృత్యువాత పడిన ఒక లోకమంతయు పునరుజ్జీవనం పొందినది. ఆ శుభప్రదమైన ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, గౌరవప్రదమైన ఇమాం, ఉత్తమ సందేశహరుడు, శ్రేష్టులైన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ఓ ప్రియమైన దేవుడా! ప్రపంచ ఆరంభము నుండి నేటి వరకు ఎవరిపై పంపనన్ని శుభములను, శాంతులను మా ఈ ప్రియమైన ప్రవక్తపై పంపుము. ఒకవేళ ఈ వైభవంతుడైన ప్రవక్త ఈ లోకమునకు రానిచో వారి (స) కి పూర్వం అవతరించిన చిన్న చిన్న ప్రవక్తలు అనగా యూనూస్, అయ్యూబ్, మరియమ్మ కుమారుడైన ఏసు, మలాకి, యహ్యా, మొ॥ వారు వాస్తవానికి వీరందరు దేవుని వైపు నుండి అవతరించినను, దేవుని అనుగ్రహములు వారిపై ఉన్నను వారి సత్యమునకు చెందిన ఆధారాలు మాకు లభించేవి కావు. ఈ ప్రవక్త ఉపకారము వలనే వారు కూడ ఈ ప్రపంచములో సత్యవంతులుగా గుర్తించబడిరి. అల్లాహుమ్మ సల్లె వ సల్లిము వ బారిక్ అలైహి వ ఆలిహి వ అస్‌హాబిహి అజ్మయీన్. వ ఆఖిరుద్దావాన అనిల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. "

(అత్‌మాముల్ ఉజ్జత్, రూహాని ఖజాయిన్, సంపుటి 8, పుట 308)

జుమా నమాజ్ తరువాత నేను ఒక పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. ఈ జనాజ అమెరికాలోని ఫ్లాడ్‌లిఫియకు చెందిన గౌ॥ సిస్టర్ సల్మా ఘని గారిది. వీరు నవంబర్ 20వ తేది 2017న 83 సంవత్సరా వయస్సులో పరమదించిరి. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** అమెరికా జమాఅత్ అధ్యక్షుల వారు ఇలా వ్రాసిరి: 1960-61 మధ్యలో 26 సంవత్సరాల వయస్సులో వీరు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. వృత్తి పరంగా వీరు ఉపధ్యాయురాలు. వీరికి 1975-76 సంవత్సరాల మధ్యలో జల్సా సాలానరబ్వాలో పాల్గొనుటకు అవకాశం లభించింది. ఆక్కడి విషయాలను మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మాహుల్లాహి గారితో భేటి అయినా విషయాలను ఎంతో ఆనందముగా వినిపించేవారు. వారికి 15 సంవత్సరాల వరకు అమెరికా సదర్ లజ్‌నాగా సేవలందించు భాగ్యము లభించింది. వారు ఎంతో శ్రద్ధతో సేవలందించినారు. సదర్ లజ్‌నా అమెరికాను వారు ఎంతో ఉన్నత స్థాయికి చేర్చినారు. అంతేగాకా వారు ఫ్లాడ్‌లిఫియా సదర్ లజ్‌నాగా కూడ ఎన్నో సార్లు ఎన్నిక అయినారు. క్రీ॥ శే॥ వారు ఐదు పర్యాయముల నమాజ్‌తో పాటు తహాజ్జుద్ నమాజ్‌ను కూడ ఎంతో శ్రద్ధతో సలుపేవారు. ఎల్లప్పుడు జమాఅత్ అభివృద్దికి కృషి చేసేవారు. ఫ్లాడ్‌లిఫియాలో మస్జిద్ పూర్తిగావాలని

**(13వ పేజి రెండవ కాలములో చదువుము)**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలాను విస్మరించి, ప్రపంచ సాధనే తమ లక్ష్యముగా భావించువారి స్థితిని అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో వర్ణించెను. మానవుడు అల్లాహ్ తఆలాను మరిచిపోయినప్పుడు షైతాన్ అతన్ని ఆవహించుకొనును. ఈ వస్తువులన్నియు అల్లాహ్ తఆలా సృష్టియే. అతని వరములు. వీటితో ప్రయోజనము పొందవలెను. ప్రపంచ కార్యక్రమాలను పూర్తిగా విడిచిపెట్టకూడదని ఎంతో స్పష్టముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ మనకు సూచించారు.

మీరు ప్రపంచమును పూర్తిగా విడిచిపెట్టాలని అల్లాహ్ తఆలా ఉద్దేశము కానేకాదు. قَدۡ اَفۡلَحَ مَنۡ زَكّٰىهَا అనగా తన ఆత్మను పరిశుద్ధము చేసుకున్నవారే తమ లక్ష్యమును పొందినారని దీని ఉద్దేశము. వ్యాపారము చేయండి, వ్యవసాయము చేయండి, ఉద్యోగము చేయండి, ఇష్టమున్నది చేయగలరు కాని తమను తాము అల్లాహ్ తఆలా పట్ల అవిధేయత వహించకుండా చూసుకోవలెను

"షహవత్" అనే పదానికి అర్థమేమనగా, ఒక వస్తువుపై అమితమైన ప్రేమను పెంచుకొని, దానిని పొందాలనే సంకల్పముతో పదే పదే ఆలోచిస్తూ ఉండడం. దీని మరొక అర్థమేమనగా, ఒక లక్ష్యము లేదా వస్తువు ద్వారా తమ మనోవాంచను తీర్చుకోవడం. నీచ, కామ కోరికలను కూడ "షహవత్" అనే అంటారు. కావున ఇలాంటి వస్తువుల ఆకాంక్ష ఒకవేళ మనసులో కల్గినచో, ఆ ఆకాంక్ష దేవుని వైపు నుండి కల్గినది కాదని, అతని అనుగ్రహముల నుండి ప్రయోజనం పొందుటకు అనువైనది కాదని, కేవలం షైతాన్ కల్గించిన భావాలని భావించాలి. ఒక సాధారణమైన కోరిక, అభిమానం, ప్రేరణ షహవత్ పరిధిలోకి రావు.

ఒక విశ్వాసి ప్రపంచ సామాగ్రిపై గర్వపడి, దానిని సాధించుటకు తమ సర్వశక్తులను ఖర్చు చేయుటకు బదులు, అల్లాహ్ తాలాను క్షమాపణలు కోరుచు, ఆయనను ప్రసన్నం చేసుకోవాలి. అంతేగాని గజ్జిరోగి వలే తన ఇహ, పరలోకాలను నాశనం చేసుకోకూడదు.

అన్నింటిని మించి ఒక విశ్వాసి అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపును, తెలుపవలెను. కొందరు మేము అల్లాహ్ తాలాకు కృతజ్ఞులమని తమను గూర్చి ప్రచారం చేసుకుంటారు, కాని ప్రాపంచిక వస్తువుల వెనుక, ప్రాపంచిక గౌరవ మర్యాదల వెనుక పరుగెత్తుచుంటారు, వాస్తవానికి ఇలాంటే వారే అసలైన హుబ్బు షహ్వాతి పరిధిలో లెక్కింపబడుదురు.

ఒక సందర్భమున ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించిరి: "ఆదమ్ సంతానము వద్ద ఒక బంగారు పర్వతము ఉన్నా కూడ అతడు తన వద్ద మరొక పర్వతము ఉన్నచో భాగుండునని తలచును. కేవలం మట్టి తప్ప మరొకటి అతని నోటిని నింపలేదు. సమాధిలోకి వెళ్ళినప్పుడే అతని ఆశకు అంతము ఉండును." మరొక సందర్భమున ఇలా తెల్పిరి: " పాశ్చాత్తపమును స్వీకరించువారి పాశ్చాత్తామును కూడ అల్లాహ్ స్వీకరించును."

అందుకే ప్రతి విశ్వాసి పొదుపును పాటించుటను అలవర్చుకోవలెను. అల్లాహ్ తాలా మనందరికి పొదుపును పాటించుటను అలవర్చుకునే భాగ్యమును ప్రసాదించు గాకా!, దైవభీతిని ప్రసాదించుగాకా!, ప్రాపంచిక వస్తువుల బదులు అల్లాహ్ తఆలా ప్రేమను పొందుట మన ఉద్దేశము కావలెను. అల్లాహ్ తఆలా క్షమాగుణము, ప్రసన్నతను పొందువారమగుదుము గాక! (ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 డిసెంబర్ 2017 (08 ఫతహ్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ

أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ ۔ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ۔ اَلرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ۔

اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۔

صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ۔

زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ مِنَ النِّسَآءِ وَالۡبَنِيۡنَ وَالۡقَنَاطِيۡرِ الۡمُقَنۡطَرَةِ مِنَ الذَّهَبِ وَالۡفِضَّةِ وَالۡخَيۡلِ الۡمُسَوَّمَةِ وَالۡاَنۡعَامِ وَالۡحَرۡثِ ؕ ذٰلِكَ مَتَاعُ الۡحَيٰوةِ الدُّنۡيَا ۚ وَاللّٰهُ عِنۡدَهٗ حُسۡنُ الۡمَاٰبِ ۔

అనువాదము: స్త్రీలు, సంతానము, రజిత స్వర్ణరాసులు, శాద్వలములు, గుఱ్ఱములు, పశువులు, పంటలు మానవులకు ప్రీతి పాత్రములు. వీటి ప్రేమను అందముగా చేసి చూపబడినది. ఇదంతయు ఇహలోక జీవితపు తాత్కాలిక సామాగ్రి. అల్లాహ్ సన్నిధానము అత్యంత రమణీయము, మహనీయము. (ఆలె ఇమ్రాన్:15)

అల్లాహ్ తఆలాను విస్మరించి, ప్రపంచ సాధనే తమ లక్ష్యముగా భావించువారి స్థితిని అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో వర్ణించెను. మానవుడు అల్లాహ్ తఆలాను మరిచిపోయినప్పుడు షైతాన్ అతన్ని ఆవహించుకొనును. ఈ వస్తువులన్నియు అల్లాహ్ తఆలా సృష్టియే. అతని వరములు. వీటితో ప్రయోజనము పొందవలెను. ప్రపంచ కార్యక్రమాలను పూర్తిగా విడిచిపెట్టకూడదని ఎంతో స్పష్టముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ మనకు సూచించారు. వివాహమాడుట కూడ అనివార్యమే, ఇది సున్నత్ కూడ. ఇలా అనేక పనులు గలవు. అనుచరులు కూడ ఈ పనులు చేసేవారు. కొందరి అనుచరుల వద్ద కోట్లాది రూపాయల ఆస్థులుండేవి, కాని వారు ప్రపంచమే సర్వమని భావించి, దానివైపే మ్రొగ్గుచూపలేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. మీరు ప్రపంచమును పూర్తిగా విడిచిపెట్టాలని అల్లాహ్ తఆలా ఉద్దేశము కానేకాదు. قَدۡ اَفۡلَحَ مَنۡ زَكّٰىهَا అనగా తన ఆత్మను పరిశుద్ధము చేసుకున్నవారే తమ లక్ష్యమును పొందినారని దీని ఉద్దేశము. వ్యాపారము చేయండి, వ్యవసాయము చేయండి, ఉద్యోగము చేయండి, ఇష్టమున్నది చేయగలరు కాని తమను తాము అల్లాహ్ తఆలా పట్ల అవిధేయత వహించకుండా చూసుకోవలెను. ఈ విషయములు మీరు అల్లాహ్ తఆలాను విస్మరించేటట్లు చేయకూడదు. (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 248, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్) మరల వారిట్లు తెల్పిరి: ఆత్మ హక్కులు సబబే కాని ఆత్మ హద్దులు దాటడం సబబు కాదు.

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 260-261, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున ఒక విశ్వాసి అల్లాహ్‌ను విస్మరించే విధముగా ప్రాపంచిక వస్తువులను ప్రేమించకూడదు. అందుకే అల్లాహ్ తఆలా ఇట్లనెను. زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ ప్రజలకు తుచ్ఛ కోరికల ప్రేమను అందముగా చేసి చూపబడెను. అలా ఆకర్షణీయముగా చూపబడిన వస్తువులు ఏవి అనే విషయాన్ని తరువాత వివరముగా కూడ తెలుపబడెను. ఇహలోక ప్రేమలో పూర్తిగా లీనమై, ఆయా సామాగ్రిని పొందు వ్యాకులతతో మాత్రమే ఉన్న మానవుల చర్చ ఈ సూక్తిలో గలదు.

"షహవత్" అనే పదానికి అర్థమేమనగా, ఒక వస్తువుపై అమితమైన ప్రేమను పెంచుకొని, దానిని పొందాలనే సంకల్పముతో పదే పదే ఆలోచిస్తూ ఉండడం. దీని మరొక అర్థమేమనగా, ఒక లక్ష్యము లేదా వస్తువు ద్వారా తమ మనోవాంచను తీర్చుకోవడం. నీచ, కామ కోరికలను కూడ "షహవత్" అనే అంటారు. కావున ఇలాంటి వస్తువుల ఆకాంక్ష ఒకవేళ మనసులో కల్గినచో, ఆ ఆకాంక్ష దేవుని వైపు నుండి కల్గినది కాదని, అతని అనుగ్రహముల నుండి ప్రయోజనం పొందుటకు అనువైనది కాదని, కేవలం షైతాన్ కల్గించిన భావాలని భావించాలి. ఒక సాధారణమైన కోరిక, అభిమానం, ప్రేరణ షహవత్ పరిధిలోకి రావు. అమితమైన కోరిక, అంతులేని ఆకాంక్ష వలన ఎలాగైనా దానిని పొందాలనే ఆలోచనలు, కలతలు పదే పదే మదిలో కలిగించునవే ఈ పరిధిలోకి వస్తాయి. ప్రాపంచిక వస్తువుల పట్ల ఒక సహజమైన ప్రేమ ఉంటుంది. కాని వాటిని వాటి హద్దులను మీరి ఆకాంక్షించినచో అవి దేవుని అనుగ్రహాన్ని కల్గించేవి గాకుండా, షైతాన్ కోరికలను తీర్చినవిగా ఉండును. అలాంటప్పుడు వాటిని సాధించడం కోసం సహజమైన, అసహజమైన అన్ని రకాల పద్ధతులను ఉపయోగించుటకు మానవుడు ప్రయత్నిస్తాడు. ప్రాపంచికులలో ఈ లక్షణాలే మనకు కనిపిస్తుంటాయి. సంపద కోసం, ప్రాపంచిక ఉన్నతి కోసం, స్త్రీలతో అక్రమ సంబంధాల కోసం వీరు హద్దులన్నింటిని అతిక్రమిస్తుంటారు. లేదా కొందరు ఆస్థిని చేజిక్కించుకొనుటకు వివాహాలు చేసుకుంటారు. భార్యలు ఆస్థిని తీసుకురావాలని కోరుకుంటారు. వారి ఇతర పనులలోను కూడ మనకు ప్రాపంచిక ధ్యేయమే కనిపిస్తుంటుంది. అందుకే ఈ వస్తువుల నుండి జాగ్రత్తగా యుండగలరని అల్లాహ్ తఆలా ముసల్మానులను చైతన్యపరిచి, ఇవి మాత్రమే మీ జీవిత ఉద్దేశము అయ్యే విధముగా మీరు మారకూడదు, ఎందుకనగా ఇవి తాత్కాలిక సామాగ్రి. మీరు అల్లాహ్ తఆలా వైపు తిరిగి పోవలసియున్నది, అతని ఎదుట హాజరు కావలసియున్నందున తమ గురించి చింతించగలరని అల్లాహ్ తఆలా ఎంతో అందమైన, పవిత్ర బోధన ముస్లిములకు అందించినప్పటికి, ముస్లిములలో అధికులు ఈ ప్రాపంచిక వస్తువులలోనే లీనమై తమ జీవిత లక్ష్యమును విస్మరించిరి. ఉలమాలు, నాయకులే గాకా అవకాశము లభించిన ప్రతి వ్యక్తి ఏదో ఒక రకంగా ప్రాపంచిక వస్తువులను పొందాలని ప్రయత్నించును. ఇటువంటి కోరికలు నాయకులలో ఏర్పడినప్పుడు దేశములు, జాతులకు కూడ నష్టము కలగడం మొదలగును. ధర్మము నుండి దూరమైన ప్రాపంచికుల పరిస్థితిని అల్లాహ్ తఆలా తెలిపిన విధముగా ముస్లిముల పరిస్థితి మారినందున నేడు ముస్లిం దేశములలో అశాంతి వాతావరణమేర్పడినది. ధనము ప్రోగు చేసుకొనుటకు ప్రజా సేవా నినాదములు చేసి నాయకులు అధికారము చేజిక్కించుకుంటారు. అనంతరం ఊహకందని రీతిలో రెండు చేతులతో దోచుకుంటారు. ప్రజల ఆధ్యాత్మికతను మెరుగుపరచు వ్యాకులత ధర్మ పండితులకు తక్కువే. ధర్మము పేరున ప్రజలను తమ వెనుక నడిపించుకోవాలని, ఏదో విధముగా అధికారములో రావాలని లేదా ప్రభుత్వముతో లాభము పొందాలని, ధనము సమకూర్చుకోవాలని, ఆస్థి పాస్తులు ప్రోగు చేసుకోవాలనేది వారి అసలు ప్రయత్నము. అల్లాహ్ తఆలా పేరు జపించినా అల్లాహ్ తఆలా పట్ల భక్తి వారి కర్మలతో బహిర్గతము కానే కాదు. పాకిస్తాన్‌లో ఈ పరిస్థితులను మనము సాధారణంగా చూస్తుంటాము. ముస్లిం నాయకులు సామాన్య ముస్లిములను కూరగాయల వలె ఊచకోత కోస్తున్నారు. మానవ ప్రాణికి విలువే లేదు. కాని ప్రభుత్వమును వీడరు. అనేక దేశములలో ఇటువంటి కార్యకలాపాలు కొనసాగుచున్నవి. మేము ప్రభుత్వములో యుండాలని, తమ శక్తిని చూపించాలని, ధనమును ప్రోగు చేయాలని ప్రయత్నింతురు. ఏ విధముగాను వారి కడుపు నిండదు. ముస్లిం దేశముల వద్ద ధనము యున్నను, సహజ వనరులు యున్నను ఎంత ధీన స్థితి యున్నదనగా బీదత్వము మరింత పెరుగుచున్నది. ఒక్క పూట ఆహారము కూడ లభించదు. ఇప్పుడు సౌదీ అరబ్‌ను ధనిక దేశమని అంటారు. కాని అక్కడ బీదత్వము ఉన్నది. అదిప్పుడు పెరుగుచున్నది. ఇంతకు ముందు కూడ పేదలుండిరి. ఇప్పుడు ఇంకా పెరుగుచున్నారు. నూనె సంపదలు ఉన్నా కూడ బీదత్వము మరింత పెరుగుచున్నది. రాజకుమారులు, నాయకులు , ధనవంతుల పరిస్థితులు మాత్రమే మెరుగుగా ఉన్నవి. ఒక్కొక్క రోజు ఎన్నో మిలియన్ల ధనమును వృధాగా ఖర్చు చేస్తున్నారు. ధనమును కూడ వీరు అక్రమంగా సంపాదిస్తారు లేదా పేదల హక్కులను హరించి సంపాదిస్తారు. కనుక ఖర్చులు కూడ వృధా వ్యసనాలకే ఖర్చు చేస్తారు. ధనమును ప్రోగు చేసే బదులు ధనమును సక్రమంగా వినియోగించాలని ఈ ప్రజలకు, పాలకులకు, రాజులకు, స్వార్థపరులకు అల్లాహ్ తఆలా సత్బుద్ధి ప్రసాదించుగాక! తద్వారా వీరు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందడంతో పాటు ప్రపంచ పరంగా కూడ వీరికి శక్తి లభించును. ముస్లిమేతర శక్తులు వీరిని తమ వెనుక నడిపించుకునే బదులు, బెదిరించే బదులు వీరి మాటను వీరి మాటలను వినునట్లుగా మారును. అమెరికా అధ్యక్షుడు తమ ప్రభుత్వ ప్రతినిధి కార్యాలయమును యురోషిలంకు మార్చాలని చెప్పినట్లు, దానిని రాజధానిగా అంగీకరించాలని ప్రకటించినట్లు ఎంతో అల్లరి అగుచున్నది. వాస్తవానికి అక్కడ ఇంతకు ముందు నుండే ఇజ్రాయిల్ కార్యాలయములన్ని గలవు. కాని ఇతర దేశములు దానిని అంగీకరించలేదు. ఇప్పుడీ ప్రకటన తరువాత ఇతర దేశాలలో చాలా అందోళన గలదు. ప్రభుత్వములు కూడ వ్యతిరేకించుచున్నవి. కాని ఇదంతా ముస్లిముల బలహీనత వల్లనే ఏర్పడినది. ముస్లిం దేశముల పరస్పర యుద్ధములు, స్వదేశములలో అంతర్ యుద్ధములు, ఈ స్థితులను ఏర్పాటు చేయుటకు ఇతరులకు అవకాశము కల్పించుట వంటి అంశాలు, ఇటువంటి ప్రకటనలు చేయుటకు అనుకూలించాయి. ముస్లిములలో పరస్పరం ఎన్నడు శాంతియుత వాతావరణం ఏర్పడకూడదని, ఫలితముగా ఇష్టమొచ్చినట్లు తాము వ్యవహరించాలని అమెరికా అధ్యక్షుడు ఆశించుచున్నాడు. అమెరికా అధ్యక్షుని నిర్ణయం ఏ విధంగాను ఆమోదయోగ్యము కాదని ఇప్పుడు సౌదీ అరబ్ ప్రకటించుచున్నది. కొద్ది రోజుల క్రితం వారి ప్రతి మాటకు తల ఊపుచుండెను. ఈరాన్‌కు వ్యతిరేకంగా ప్రకటన చేయబడినప్పుడు అమెరికాకు అనుకూలముగా పలుకెను. మేము ప్రతి ముస్లిం దేశము వెంట యున్నాము, కనుక ముస్లిములకు విరుద్ధముగా పెద్ద శక్తులచే చేయబడిన ఎటువంటి చర్యలను మేము సహించమని అప్పుడు వారు నివారించవలసి యుండెను. యెమెన్‌కు విరుద్ధముగా చేయబడుచున్న చర్యలలో కూడ సౌది అరబ్ పెద్ద శక్తులతో సహాయము పొందుచున్నది. అమెరికా నుండి లబ్ది పొందుటకు అమెరికాకు అనుకూలముగా మాట్లాడెను. ప్రాపంచిక తాత్కాలిక సామాగ్రి పొందుటకు అల్లాహ్ తఆలా ఆదేశముల నుండి దూరమైరి. అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించనందున ఈ ఫలితము ఏర్పడినది. అనంతరం వీరు నెత్తి మీద కూర్చుంటారు. కేవలం ప్రపంచ అన్వేషణలో యుండే వారిని, ప్రాపంచిక కోరికలను పొందు వ్యాకులతలో యున్న వారిని దురద వ్యాధి సోకిన వ్యక్తితో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పోల్చిరి. గోకుకుంటున్నప్పుడు ఆనందము కలుగును. అతడు తన శరీరమును గోకుకుంటూ నాకు ఎంతో సుఖము కలుగుతుందని భావించును. కాని అతడు తన శరీరమును గాయపర్చుకొనును. మరి కొందరు అలా గోకుకుంటూ రక్తంను ప్రవహింప జేసుకుంటారు.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 155, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)**

కావున అవసరానికి మించిన ఇలాంటి కోరికలు మానవున్ని ఆందోళనకు గురి చేయును. తమ శక్తి పెరుగుచున్నదని లేదా తమ వర్గం ఆధిక్యతను సాధిస్తున్నదని వీరు భావిస్తుంటారు. వాస్తవానికి వీరే తమను తాముగా వారికి అప్పగించుకొనుచున్నారనే విషయాన్ని గ్రహించలేక పోవుచున్నారు. ఈ అంశమును మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లు ప్రస్తావించెను.

اِعْلَمُوْٓا اَنَّمَا الْحَيٰوةُ الدُّنْيَا لَعِبٌ وَّلَهْوٌ وَّزِيْنَةٌ وَّتَفَاخُرٌۢ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِى الْاَمْوَالِ وَالْاَوْلَادِ ۭ
كَمَثَلِ غَيْثٍ اَعْجَبَ الْكُفَّارَ نَبَاتُهٗ ثُمَّ يَهِيْجُ فَتَرٰىهُ مُصْفَرًّا ثُمَّ يَكُوْنُ حُطٰمًا ۭ وَفِي الْاٰخِرَةِ
عَذَابٌ شَدِيْدٌ ۙ وَّمَغْفِرَةٌ مِّنَ اللّٰهِ وَرِضْوَانٌ ۭ وَمَا الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا مَتَاعُ الْغُرُوْرِ

అనగా ప్రపంచ జీవితము కేవలము ఆటల పాటలు, వాంఛల పూర్తికి

సాధనము మాత్రమేని తెలుసుకొనుము. అది ఉత్తమ ఉద్దేశము నుండి దూరము చేయును. అలంకరణ, పరస్పరము ఒకరితో నొకరు గర్వపడుట, ధనము, సంతానములో పోటీపడుటకు ప్రయత్నించడమే. దాని ఉదాహరణ వర్షము వలన పండిన పంట వలే నున్నది. అది శీఘ్రగతిలో పెరిగి అవిశ్వాసులను సంతోషపెట్టును. తరువాత దానిని నీవు పసుపు పచ్చగా అగునది చూచెదవు. తరువాత అది ముక్కలు ముక్కలుగా అయిపోవును. పరలోకములో కఠిన శిక్ష (విధించబడి) వున్నది. అల్లాహ్ వైపు నుండి క్షమాపణ, అనుగ్రహము కూడ. ప్రపంచ జీవితము కేవలము మోసపు ఒక తాత్కాలిక సాధనము మాత్రమే. (హదీద్:21)

కావున ఒక విశ్వాసి ప్రపంచ సామాగ్రిపై గర్వపడి, దానిని సాధించుటకు తమ సర్వశక్తులను ఖర్చు చేయుటకు బదులు, అల్లాహ్ తాలాను క్షమాపణలు కోరుచు, ఆయనను ప్రసన్నం చేసుకోవాలి. అంతేగాని గజ్జిరోగి వలే తన ఇహ, పరలోకాలను నాశనం చేసుకోకూడదు. ఈ ప్రాపంచిక జీవిత సామాగ్రి, దాని పరిస్థితిని వర్ణించుచు ఒక సమావేశములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. "మానవుడు ఎంత వరకు ఆందోళన నుండి దూరముండునో అంత వరకే అతని కోరికలు పూర్తి అగును.(అనగా ప్రాపంచిక కోరికలు, వాటిని పొందాలనే ఆందోళనలు) మరల ఇట్లనిరి: "ఆందోళన గల వ్యక్తి చాతిలో అగ్ని ఉండును. అతడు ఆపదలో పడియుండును. ఆందోళన నుండి మోక్షము పొందుటయే ఈ జీవితములో సుఖమనబడును." (అవసరానికి మించి సాధించాలనే అమితమైన ఆకాంక్షను పూర్తిగా విడనాడాలి, అప్పుడే మోక్షం లభిస్తుంది) వారిట్లనిరి. "ఒక వ్యక్తి గుర్రముపై వెళ్లుచుండగా, ఒక ముస్లిం భక్తుడు ఒక చోట కూర్చొని ఉండుటను గమనించెను. అతడు అతి కష్టముగా తన మర్మాంగములను మాత్రమే కప్పుకొని యుండెను." (చిన్నపాటి వస్త్రము అయినందున అతడు కేవలం తన మర్మాంగములనే కప్పుకొనెను.) " ఆ బాటసారి, బాబా బాగున్నవా? అని అడిగెను. కోరికలన్ని తీరిన వ్యక్తి ఎలా ఉండునో నేను కూడ అలాగె ఉన్నానని ఆ భక్తుడు సమాధానమిచ్చెను. అతని సమాధానం వలన ఆ బాటసారికి ఆశ్చర్యము కలిగి, నీ కోరికలన్నియు ఎలా తీర్చుకున్నావని మరల ప్రశ్నించెను. అందుకు ఆ భక్తుడు కోరికలన్ని విడనాడినచో ఆ కోరికలన్ని తీరినట్లే కదా! అని సమాధానం ఇచ్చెను." వారిట్లనిరి. సారాంశమేమనగా, కోరికలన్ని తీర్చుకోవాలని ప్రయత్నించినప్పుడే ఇబ్బంధులు కల్గును. కాని అవసరాన్ని దృష్టియందుంచుకొని ప్రయత్నించినచో అవి ఎలాంటి కష్టము లేకుండా లభించును." మరల వారిట్లు తెల్పిరి: "ఆనందము కలిగి దుఃఖము లేకపోవడమే మోక్షము, ముక్తి అనబడును. దుఃఖము గల జీవితము ఇహ పరలోకములో మంచిది కాదు." వారిట్లనిరి. "………. ఈ జీవితము ఏదో ఒక విధముగా ముగిసిపోవును. ఎందుకనగా ఇది మంచు ముక్కల వంటిది. దానిని ఎంతటి పెట్టెలలో, బట్టలలో మడిచి పెట్టినా అది కరిగిపోవును." (వారు (అ) జీవితమును మంచు ముక్కలతో పోల్చిరి, అది మంచు వలె కరిగిపోవును) మరల వారిట్లు తెల్పిరి: " జీవితమును నిలుపుకోవడం కోసం ఎన్ని విధాలుగా ప్రయత్నించినను అది చివరికి క్షీణిస్తూనే ఉంటుంది. ఇది సత్యం. ప్రతి రోజు ఏదో ఒక మార్పు వస్తూనే ఉంటుంది. ప్రపంచములో వైద్యులు ఉన్నారు, ఔషదములు తయారు చేయువారు ఉన్నారు. కాని ఎవ్వరు కూడ జీవితము క్షీణించిపోకుండా ఉండుటకు ఎలాంటి ఔషదమును నిర్ధారించలేదు." (మానవుడు ఇన్ని సంవత్సరాల వరకు జీవించగలడని, లేదా శాశ్వతముగా జీవించగలడని ఎవరు కూడ వ్రాసి ఇవ్వలేరు) మరల వారిట్లు తెల్పిరి: " ప్రజలు వృద్ధాప్యంలోకి అడుగు వేస్తున్న సమయంలో కొందరు వారిని సంతోష పెట్టుటకు వారి వద్దకు వచ్చి నీ వయస్సు ఏ మాత్రం గలదు? అని అడుగుచుంటారు. " (చిన్న వయస్సుయే కదా, 60 లేదా 70 సంవత్సాలు, దీనిని వృద్ధాప్య వయస్సు అంటారా? అని అంటూ ఉంటారు. కాని ఇవన్ని సరదా మాటలు) మరల వారిట్లనిరి: "మానవుడు దీర్ఘకాలిక జీవితమును ఆశిస్తు మనోవాంచలలో చిక్కుకుంటాడు. ప్రపంచములో వయస్సును పరిగణలోకి తీసుకుంటారు, కాని 60 సంవత్సరాలు దాటిన తరువాత మానవుని శక్తి సమార్థ్యలన్ని తగ్గుముఖం పడుతాయి. 80 లేదా 82 సంవత్సారాల వరకు శక్తి , సామార్థ్యలతో జీవించే వారు చాలా అదృష్టవంతులు, కాని అనేకులు 60 సంవత్సరాల వయస్సులోనే నిర్జీవ మానవులుగా మిగిలిపోతుంటారు. వారితో ఎలాంటి సలహాలు, సూచనలు తీసుకునే అవకాశమే లభించదు." (ఇతరులు వారి అనుభవము నుండి ఎలాంటి సహాయమును పొందలేక పోతారు) " వారిలో విజ్ఞానం, వివేకంలు కూడ ఉండవు. ఇలాంటి వృద్ధులకు సమయాను కూలముగా భోజనము వడ్డించకుండా కొందరు మహిళలు వారిపై దౌర్జన్యం చేస్తుంటారు." (కొన్ని గృహాలలో గల మహిళలు కొంత మంది వయస్సు పైబడిన వారి పట్ల సరిగా వ్యవహరించరు) మరల వారిట్లనిరి: "కష్టమైన పని ఏమిటనగా, యుక్తవయస్సులో మానవుడు మైకంలో ఉంటాడు. అతనికి మరణం గుర్తుకురాదు." (ఇదే విధముగా అన్ని అధికారాలు ఉన్న వ్యక్తులు కూడ జీవితాంతము ఇలాగే ఉంటామని భావిస్తుంటారు.) మరల వారిట్లు తెల్పిరి: "చెడు పనులన్ని చేస్తుంటాడు చివరికి ఏదో సత్కార్యాము చేయాలని ప్రయత్నిస్తాడు కాని అప్పటికే ఏమి చేయలేకపోతాడు. అందుకే ఈ యుక్త వయస్సును వరముగా భావించవలెను". వారు (అ) సమావేశంలో కూర్చోని ఉన్న హైందవ వ్యక్తి షరంపత్తును ఉద్దేశిస్తూ ఇలా నచ్చ జెప్పిరి: "నీ జీవితంలో నీవు కోరుకున్న కోరికలన్నింటిలో నేటి వరకు కొన్ని నెరవేర వచ్చును. కాని ఒక్కసారి ఆలోచించి చూడుము, అవి కేవలం గాలి బుడగల వలే అనిపించును, ఎందుకనగా వాటి వలన చేకూరిన ప్రయోజనం అంత పెద్దగా ఉండక పోవచ్చును. గడిచిన సుఖముతో ఎలాంటి లాభము లేదు, వాటిని తలచుకున్నచో బాధయే మిగులును." (గతంలో మానవుడు సుఖాలను అనుభవించి మరల కష్టాలలో చిక్కుకున్నచో గత సుఖము వలన ఏం ప్రయోజనం చేకూరినట్లు. ఒకవేళ మానవుడు ఆ రోజులను గుర్తుకు తెచ్చుకున్నచో బాధ తప్ప మరేమి లభించును) మరల ఇట్లనిరి: " వివేక వంతునికి ఇందులో ఒక గుణపాఠం గలదు, అదేమనగా మానవుడు కేవలం సమయపాలకుడు " (అనగా సమయానుకూలముగా నడుచుకోవాలి, ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించుకోవాలి.) " తన వద్ద సమయమే అతని అసలైన జీవితము. గడిచిన సమయం మరణించిన జీవితముతో సమానం. వాటి గూర్చి ఆలోచించడం వృధాయే, చూడండి తల్లి ఒడిలో పాప ఉన్నప్పుడు ఎంత సంతోషముగా ఉండునో, అందరు ఎత్తుకొని త్రిప్పు తుంటారు, చూడడానికి ఆ జీవితం స్వర్గమైమనదిగా ఉంటుంది. ఆ జీవితం ఎక్కడ ఉందో ఒక్కసారి ఆలోచించి చూడండి." (ఆ జీవితం గడిచిపోయింది, ప్రపంచపు వస్తువులన్ని అని తాత్కాలికమే, సుఃఖాలు కూడ తాత్కాలికమే, అందుకే ఎవరికైన సుఃఖాలు కల్గినచో, అధికారము లభించినచో, శక్తి సామార్థ్యలు లభించినచో అవన్నియు తాత్కాలికమే అని భావించాలి.) మరల వారిట్లు తెల్పిరి: " ఆ కాలము మళ్ళీ ఎక్కడ దొరుకుతుంది?." వారొక సత్యమును తెల్పుచూ, ఒక ఉల్లేఖనంను గూర్చి తెల్పుచు మరల ఇట్లనిరి: "ఒక చక్రవర్తి ప్రయాణిస్తున్నాడు. ఒక చోట చిన్న పిల్లలను చూసి నేను ఆ సమయంను కోల్పోయిన తరువాత చాలా బాధలను ఎదుర్కొంటున్నాను అని రోధిచండం ప్రారంభించెను." ( చిన్నపిల్లలు ఆడుకొంటున్నారు, అన్ని రకాల ఆందోళనల నుండి దూరం ఉన్నారు, అందుకే అతనికి ఒక్కసారిగా అతని బాల్యం గుర్తుకు వచ్చినది, బాల్యం ఎంత భాగున్నది, నేడు ఎలా ఉన్నది?, చక్రవర్తులకు కూడ అన్ని రకాల భోగభాగ్యాలు ఉన్నా కూడ వారికి ఏవో కలతలు, అందోళనలు ఉంటాయి. వారు తెల్పునదేమనగా ఈ ఆలోచన ఉండాలి.) మరల వారిట్లనిరి: " కురువృద్ధాప్యం చాలా భయంకరమైనది, ఆ కాలంలో మరణం కన్న ముందు అన్ని అవయవాలు నిర్జీవమైపోతాయి, అందుకే తన వారు కూడ త్వరగా చనిపోతే భాగుండునని ఎదురు చూస్తుంటారు." (కొంత మంది వారసుల హృదయాలు చాలా కఠినముగా ఉంటాయి, వారి తల్లిదండ్రులు కురు వృద్ధాప్యంలో ఉన్నచో ఈ వయస్సులో మాకు వీరి బాధ్యత ఎందుకు అని ఆలోచిస్తుంటారు. వారు (స) జీవితపు ఈ సత్యమునే బోధిస్తున్నారు.) " పళ్ళు రాలిపోతాయి, చూపు కనిపించదు, ఎలా ఉన్నకూడ చివరికి విగ్రహంల మారిపోతారు. రూపం కూడ మారిపోతుంది. మరి కొందరు అంతుచిక్కని జబ్బులకు గురి అయ్యి చివరికి ఆత్మహత్య కూడ చేసుకుంటారు." ( ఈ విషయమును కూడ మనము

నేడు చూస్తున్నాము. ప్రపంచములో ఈ విధముగానే జరుగుతుంది. మానవునికి ఏ మాత్రం విలువ లేకుండా పోయింది. అయిన కూడ మానవుడు యుక్త వయస్సులో, ధనమును ప్రోగు చేస్తున్నప్పుడు. అధికారము చేతులోకి వచ్చినప్పుడు రాబోయే కాలంలో తనకు ఏం జరుగపోతుందో తెలుసుకోలేకపోతాడు. ) మరల వారిట్లనిరి: " ఒక్కో సారి మానవుడు ఏ దుఃఖముల నుండి తప్పించుకోదలచునో వాటిలోనే అకస్మాత్తుగా ఇరుక్కుపోవును. సంతానము మంచిది కానిచో ఇంకా ఆవేదనకు గురగును. తప్పు చేశాను, జీవితము వృథాగా గడిచిపోయినదని అప్పుడు భావించును." ( అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించినచో బాగుండునని, ప్రపంచములో నిమగ్నమై అల్లాహ్ తఆలాను మరచిపోయే బదులు అల్లాహ్ ఆదేశముల ప్రకారము జీవితము గడిపినచో బాగుండునని అప్పుడు గుర్తుకు వచ్చును.) మరల వారిట్లనిరి: దేవుని వైపు శ్రద్ధ చూపు వాడే వివేకవంతుడు. దేవుడు ఒక్కడే అని, అతనికి సాటి మరెవ్వరు లేరని స్వీకరించవలెను. ఏ ఇతర దేవుడు, దేవత ఎవరు కూడ ఏ విధముగా సహాయం చేయలేరు, ఈ వాస్తవాన్ని నేను పరిశీలించి అనుభవంతో చెబుతున్నాను, ఒకవేళ అతడు దేవుని వైపు మరలనిచో అతనికి ఎవరు సహాయం చేయలేరు. ఏదేని కష్టము వచ్చినచో అతనికి ఎవరు కూడ సహకరం అందించలేరు, మానవునికి ఎన్నో కష్టాలు వచ్చును. అందుకే సకల లోకాల ఆరాధ్యుడు ఒక్కడే అనే విషయాన్ని గుర్తించుము. అతడే తల్లి హృదయంలో ప్రేమను పుట్టించును. ఒకవేళ అతడు ఆ ప్రేమను పుట్టించనిచో కన్న తల్లి కూడ తన పిల్లలను ప్రేమతో పెంచలేదు. అందుకే ఆ దైవానికి మరెవరిని సాటి చేయకుము. " ఈ విధముగా వారు ఆ హైందవునికి హితోపదేశము చేసిరి.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 422-425, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

దేవుళ్ళు, దేవతలను కొన్ని ధర్మాల వారు విగ్రహాల రూపంలో తయారు చేసుకుంటారు, మరికొందరు ఈ ప్రాపంచిక వస్తువులను అనగా ధనమును, సంతానాన్ని, అధికారమును, ఆధిపత్యమును కూడ అల్లాహ్‌తాలాకు సమానముగా భావిస్తుంటారు, మరి కొందరు మిత్రుత్వం ద్వారా, అనగా నేను ముందే తెల్పినట్లు వారు అగ్రరాజ్యాల చెంతకు చేరినచో తమకు ఏమి కాదని భావించేవారు. వారినే వీరు దేవుడిగా కొలుస్తారు, కాని ఇవన్నియు ఒక రోజు అంతమొందుతాయి. ఇలాంటి వారి స్థావరం అల్లాహ్ తాలా తెల్పినట్లుగా నరకమే అవుతుంది. మరొక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఎవరైతే దేవుని వారలగుదురో దేవుడు కూడ వారి వాడే అగును, అతడు ఎవరి మోసంనకు గురికాడు, ఒకవేళ ఎవరైన కపటపు ప్రదర్శనల ద్వారా అతని మోసం చేయాలని ప్రయత్నించినచో అతి వారి అజ్ఞానము, మూర్ఖత్వమే అవుతుంది. స్వయముగా అతడే తనను తాను మోసం చేసుకుంటున్నాడు. ప్రాపంచిక ప్రేమ, ప్రాపంచిక సౌందర్యమే అన్ని రకాల తప్పుడు పనులకు మూల కారణాలు, అందుకే మానవుడు అంధుడై మానవత్వం నుండి దూరమైపోతాడు, తాను ఏమి చేస్తున్నాడో, ఏమి చేయాలో తనకే తెలియని దుస్థితిలో ఉంటాడు, ఒక వివేకవంతుడే సాధారణముగా ఒకరి చేతిలో మోసపోనప్పుడు అల్లాహ్ తాలా ఏవిధముగా మానవుని చేతిలో మోసపోవును. చెడు పనులకు మాలము ప్రాపంచిక ప్రేమ. ఈ ప్రాపంచిక వ్యామోహమే నేడు ముసల్మానులను దీనమైన స్థితిలోకి జారవేసి, వారిని నాశనం చేసింది. పడుకున్నప్పుడు, మేల్కొన్నప్పుడు, నిలుచున్నప్పుడు, కూర్చునప్పుడు, నడుస్తున్నప్పుడు, తిరుగుచున్నప్పుడు అన్ని వేళలో ఈ ప్రాపంచిక వ్యామోహమే వారిని కలచి వేసేది." ( కేవలం వారికి ప్రాపంచిక వ్యాకులతయే ఉండేది) " సమాధులలోకి వెళ్ళవలసి వస్తుంది అనే ఆలోచనయే వారికి కలుగలేదు. ఇలాంటి వారు ఏ మాత్రం అల్లాహ్ తాలాకు భయపడిన, ధర్మము కోసం కొంచమైన వ్యాకులత చెందినచో ఎంతో ప్రయోజనమును పొందేవారు. "

(అహ్మదీయులలో, అహ్మదీయేతరులలో భేదముఏమిటి?, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 483, కంప్యూటరైజ్డ్ ప్రచురణ 2009, ఇంగ్లాండ్)

అందుకే ఒక విశ్వాసి ప్రాపంచిక కార్యములలో లీనమయ్యే బదులు తమ పరలోకమును చక్కదిద్దుకొను, అల్లాహ్ తఆలా ప్రేమను పొందుటకు కలత చెందాలి. అతనిలో సరిదిద్దుకునే తత్వము ఏర్పడవలెను. ప్రాపంచిక సామాగ్రిని అల్లాహ్ తఆలా వరమని భావించుచు వినియోగించవచ్చును కాని దానిని దేవునిగా భావించరాదు. దాని వెనుకాలే పరుగెత్త కూడదు. మన నిజమైన ఆరాధనార్హుడే అల్లాహ్. ఒక విశ్వాసి అల్లాహ్ తాలాను అమితముగా ప్రేమించవలెను. అల్లాహ్ తఆలాను ప్రేమించినప్పుడే మానవునిలో నిష్టాపరత ఏర్పడును. సరిదిద్దుకునే తత్వము ఏర్పడును. وَالَّذِيْنَ اٰمَنُوْٓا اَشَدُّ حُبًّا لِّلّٰهِ (అల్ బఖర: 166) అల్లాహ్ తఆలాను అందరికంటే ఎక్కువ ప్రేమించుటయే విశ్వాసి గుర్తింపు అని అల్లాహ్ తఆలా తెలిపెను.

అల్లాహ్ తాలాను ప్రేమించు విధానాన్ని తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "ఒక విశ్వాసి తనకు సాటి కల్పించడాన్ని అల్లాహ్ తాలా స్వాభిమానము భరించలేదని గ్రహించుము," ( అల్లాహ్‌కు సాటి కల్పించడానికి ఆయన స్వాభిమానం అంగీకరించదు.) మరల ఇలా తెల్పిరి: " మన విశ్వాసం మనకు అత్యంత ప్రియమైనది, అది సురక్షితముగా ఉండాలంటే (అల్లాహ్ ) అభిమానంలో ఇతరులకు సాటి కల్పించరాదు, అందుకే అల్లాహ్ తాలా وَالَّذِيْنَ اٰمَنُوْٓا اَشَدُّ حُبًّا لِّلّٰهِ (అల్ బఖర: 166) అల్లాహ్ తఆలాను అందరికంటే ఎక్కువ ప్రేమించుటయే విశ్వాసి గుర్తింపు అని అల్లాహ్ తాలా తెలిపెను. అనగా అభిమానంలో ప్రత్యేక స్థానం వైభవోపేతుడైనా అల్లాహ్‌కే దక్కును, ఆయన హక్కును ఇతరులకు కట్టబెట్టిన వ్యక్తి నాశనమవుతాడు. దేవుని సత్య భక్తులకు లభించే శుభములు, వరములు అన్నియు కేవలం సాధారణ స్మరణలతో, నమాజ్‌లతో, రోజాలతోనే లభిస్తాయా?. లేదు అవన్నియు దైవ ప్రేమలో లీనమవడం వలన లభిస్తాయి. అతని దాసులు ఎల్లప్పుడు అతనితోనే ఉంటారు. తమ స్వహస్తాల ద్వారా ఇతరులను అతని మార్గంలో త్యాగం చేస్తారు," మరల ఇట్లనిరి: " తమ ప్రాణముగా భావించే వారిని ఒక్కసారిగా దైవ మార్గంలో వదిలివేయడం వలన కలిగే బాధ, దాని వాస్తవమును కూడ నాకు తెలియును. కాని నా స్వాభిమానం అంగీకరించని విషయమేమనగా, మన స్వచ్ఛమైన దేవునికి సాటిగా మరెవరిని నిలుపరాదు. దేవుని ప్రేమను దూరం చేయునటువంటి ప్రతీ బాహ్యవస్తువును, ఆ కారకములు ధనము గాని, సంతానం గాని, మరేదైన గాని అవిశ్వాస సాధనముగా, అతి పెద్ద పాపముగా భావించాలి అనే ఫత్వా చాలా కాలం నుండి నా హృదయంలో కదలాడుతుంది. దేవుని అనుగ్రహము, అతని కరుణకు మూలము కాని వస్తువులన్నియు విశ్వాసమును నాశనం చేయునవిగానే భావించాలి."

((అల్ హఖమ్, ఆగస్టు 10, 1901. పుట 9, సంఖ్య 29, సంచిక 5, తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అధ్యాయము అల్ బఖర:166)

ఇలాంటి అవకాశములను కల్పించుట కూడ అల్లాహ్ తాలా దయా, కరుణల విశిష్టతయే. లేనిచో విశ్వాసం నశించి పోవును. ప్రాపంచిక ప్రేమ అమితమైన మనోవాంఛగా మారి తన ముందు నిలుస్తుందనే విషయాన్ని ఒక విశ్వాసి ఎన్నడు జీర్ణించుకోలేడు. ఇందు కోసము ప్రతి విశ్వాసి తన దైవభీతిలో, పొదుపులో తప్పక ప్రగతి చెందాల్సిన అవసరం ఎంతైన గలదు. అందుకోసమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "నిష్టాపరతను పాటించుము, ఫలితముగా అందరికన్న గొప్ప దాసుడువి కాగలవని" ప్రవచించిరి. దేవుని అభిమానం, నిష్టాపరత హృదయంలో జనించినప్పుడే దాసత్వం, మరియు అతని ఆరాధనల హక్కులను మానవుడు నెరవేర్చగలడు. పొదుపును అలవర్చుకోవడం కూడ ఒక సత్యమైన దాసుని లక్షణం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా ప్రవచించిరి: " పొదుపును అలవర్చుకున్నచో కృతజ్ఞడవు కాగలవు"

(సునన్ ఇబ్నే మాజా, కితాబు జ్జుహద్, బాబ్ అల్ వరా వత్తఖ్వా, హదీస్ సంఖ్య 4217)

అన్నింటిని మించి ఒక విశ్వాసి అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపును, తెలుపవలెను. కొందరు మేము అల్లాహ్ తాలాకు కృతజ్ఞులమని తమను గూర్చి ప్రచారం చేసుకుంటారు, కాని ప్రాపంచిక వస్తువుల వెనుక, ప్రాపంచిక గౌరవ మర్యాదల వెనుక పరుగెత్తుచుంటారు, వాస్తవానికి ఇలాంటే వారే అసలైన హుబ్బు షహ్వాతి పరిధిలో లెక్కింపబడుదురు. వారు అసలైన కృతజ్ఞులు

కాలేరు. ఇలాంటి ప్రాపంచీకులను గూర్చి తెల్పుచూ ఒక సందర్భమున ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించిరి: "ఆదమ్ సంతానము వద్ద ఒక బంగారు పర్వతము ఉన్నా కూడ అతడు తన వద్ద మరొక పర్వతము ఉన్నచో భాగుండునని తలచును. కేవలం మట్టి తప్ప మరొకటి అతని నోటిని నింపలేదు. సమాధిలోకి వెళ్ళినప్పుడే అతని ఆశకు అంతము ఉండును." మరొక సందర్భమున ఇలా తెల్పిరి: " పాశ్చాత్తపమును స్వీకరించువారి పాశ్చాత్తామును కూడ అల్లాహ్ స్వీకరించును."

(సహి బుఖారి, కితాబ్ అర్రిఖాఖ్; హదీస్ 6438)

కావున ప్రాణం ఉన్నప్పుడే మానవుడు తాను చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తము చేసుకోవలెను.

ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక విశ్వాసి సంతృప్తి స్థాయిని తెల్పుచూ ఇలా సెలవిచ్చిరి: " ఒక వ్యక్తి మనో సంతృప్తితో, ఆరోగ్యముతో ఉదయాన్ని ప్రారంభించినచో, ఆ సమయంలో అతని వద్ద ఒకరోజుకు సరిపడ అహార పదార్థాలు ఉన్నచో ఒక విధముగా అతడు ప్రపంచం మొత్తమును జయించినవాడగును, అతని కోరికలన్ని తీర్చుకున్నవాడగును. "

(సునన్ తిర్మిజి, అబువాబు జ్జహద్, బాబ్ ఫిల్ వస్పి మన్ హాజితుద్దునియాచ,, హదీస్ సంఖ్య 2346)

అందుకే ప్రతి విశ్వాసి పొదుపును పాటించుటను అలవర్చుకోవలెను. అల్లాహ్ తాలా మనందరికి పొదుపును పాటించుటను అలవర్చుకునే భాగ్యమును ప్రసాదించు గాకా!, దైవభీతిని ప్రసాదించుగాకా!, ప్రాపంచిక వస్తువుల బదులు అల్లాహ్ తఆలా ప్రేమను పొందుట మన ఉద్దేశము కావలెను. అల్లాహ్ తఆలా క్షమాగుణము, ప్రసన్నతను పొందువారమగుదుము గాక! (ఆమీన్)

నేనింతకు ముందు సంక్షిప్తముగా ప్రస్తావించినట్లు నేనొక దుఆ గురించి శ్రద్ధ కలిగించదలచితిని. ముస్లిం దేశముల నాయకులు ప్రాపంచిక కోరికలలో లీనమైయున్నారు. ఆచరణలో అల్లాహ్ తఆలా బదులు పెద్ద శక్తులను తమ దేవునిగా చేసుకున్నారు. వారితో స్నేహము మన ఉనికి, ప్రగతికి ఆధారము కావచ్చునని వారు భావింతురు. వాస్తవానికి అమెరికా గురించి ఒక జర్మన్ విశ్లేషకుడు ఇట్లు వ్రాసెను. ప్రపంచము వాషింగ్టన్‌ను తమకు ఆదర్శముగా భావించుచున్నది. గతంలో కూడ భావించేవారు, భావించుటకు ప్రయత్నించేవారు, దానిని అనుసరించుటకు ప్రయత్నించాలని చేసేవారు, కాని బహుశా దానికా స్థాయి ఇప్పుడు లేదు. ఎందుకనగా దాని బదులు ఇప్పుడు చైనా రాజధాని బీజింగ్ ఆదర్శముగా నిలుచుచున్నది. అమెరికా తన పలుకుబడి కోల్పోయినది. ప్రాపంచిక ఆసరాలు తాత్కాలికమైనవి. నేడు కనిపించును రేపు కనుమరుగగును. ముస్లిములు ఇప్పుడు వాస్తవమును అర్థము చేసుకోవలెను. ఇజ్రాయీల్‌తో బహుశా సంప్రదింపులు మెరుగుపడును, మరింత గట్టి పడునని, తద్వారా వారి పలుకుబడి పెరుగునని యురోషిలంనకు ప్రతినిధి కార్యాలయము మార్చుటకు ప్రకటన చేశారు. కాని అల్లాహ్ తఆలా తరపున క్షీణత ఏర్పడినపుడు ప్రాపంచిక స్నేహము, ఒప్పందములు పనికిరావు. ఇప్పుడే పెద్ద శక్తులు ప్రత్యేకంగా అమెరికా కూడ ప్రభావితమగుచున్నట్లు అనిపించుచున్నది. ఫలితము ఎప్పుడు వెలువడునో అల్లాహ్ తఆలాకే తెలుసు. కాని ముస్లిములను పరస్పరం కలహించుకొనుటకు ప్రయత్నములు ఈ స్థితులలో ఇంకా పెరుగును. అందుకే ముస్లిములకు అల్లాహ్ తఆలా సత్బుద్ధి ప్రసాదించాలని మనము దుఆ చేయవలెను. ఇప్పుడిక వీరిలో ఐక్యత ఏర్పడుగాక! దేశముల మధ్య సంభవించబోవు యుద్ధ వాతావరణము కూడ తొలగిపోవుగాక! ముస్లిం దేశములలో అంతర్యుద్ధముల వలన లక్షలాది ప్రాణాలు గాలిలో కలిసిపోయినవి. అల్లాహ్ తఆలా వారికి సత్బుద్ధి ప్రసాదించుగాక! వీరొక జాతిగా మారుదురుగాక! ఇస్లాం శత్రువులు తమ లక్ష్యమును పొందకుండా పరస్పర యుద్ధములు అంతమగుగాక! అల్లాహ్ తఆలా పంపిన మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను ముస్లిములు నమ్మవలెనని ఎంతో ఎక్కువగా మనము దుఆ చేయవలెను, తద్వారా వీరు పరస్పరమే కాక ప్రపంచములో కూడ శాంతిని స్థాపించువారు కావచ్చును.

★ ★ ★

(8 వ పేజి తరువాత)

ఎంతగానో ఆకాంక్షించేవారు, అందుకోసం దుఆలు చేసేవారు. అతి త్వరలో మస్జిద్ పూర్తి అవుతుందని విశ్వసిస్తున్నాము. మరల గౌ॥ అధ్యక్షుల వారు ఇలా వ్రాసిరి: ప్రాంతీయ సదర్ గారు వారిని గూర్చి ఇలా వ్రాసిరి: ఒక సదర్‌గా నేను ఉన్నందుకు వారు నాతో ఎంతో గౌరవముగా, సహాయ సహకారములందిస్తూ ఉండేవారు. రెండు నెలల క్రితం వారికి పొట్ట క్యాన్సర్ రావడం జరిగింది. వారి మరణంనకు ఒక వారం రోజుల ముందు నేను వారిని కలవడానికి వెళ్ళాను. అప్పుడు వారు తన వీలునామను వినిపించిరి. డాక్టర్ గారు ఆరు నెలల వరకు అని అంటున్నారు, కాని నేను కొన్ని రోజులు వరకు మాత్రమే జీవిస్తాను. జనాజ మీరే చదువించండి. మూడు రోజుల కన్న ఎక్కువగా ఎదురు చూడకండి. విల్లింగ్ బారో మస్జిద్‌లో జనాజ చదువించండి. సమాధి ఫ్లాడ్‌లిఫియాలో చేయండి. క్రీ॥ శే॥ వారికి సంతానం లేదు. వారి కుటుంబములో ఎవరు అహ్మదీయులు గాని, అహ్మదీయేతర ముస్లింలుగాని లేరు. అయినా కూడ వారు ఇతరసోదర, సోదరీమణులలో ఎంతో చక్కగా వ్యవహరించేవారు. అక్కడి సదర్ లజ్‌నా గారు ఇలా వ్రాసిరి: వారి బాల్యం క్రైస్తవ వాతవరణంలో కొనసాగింది. కాని వారు 15 సంవత్సరాల వయస్సులోనే వారి మేథస్సులో హజ్రత్ ఈసా అలైహిస్సలాం శిలువపై మరణంను గూర్చి, క్రైస్తవ ధర్మము తప్పుడు సిద్ధాంతాలు. రక్తంతో పాప పరిహారము. అనే సిద్ధాంతాలపై ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. వారి మనస్సుకు, మేథస్సుకు ప్రశాంతతను చేకూర్చే మరొక ధర్మము కోసం అన్వేషించసాగిరి. ఆ అన్వేషణలోనే వారు కేథలిక్ ధర్మమును గూర్చి అధ్యాయణం చేయసాగిరి. అదే విధముగా ఇతర ధర్మాలను అనగా, బౌద్ధ మతం, హిందూ మతం, మరికొన్ని క్రైస్తవ ధర్మపు ఇతర వర్గాలను గూర్చి కూడ అధ్యాయణం ప్రారంభించారు. కాని ప్రతి ధర్మములో వారు స్వచ్ఛమైన బోధనలను పొందిరి, కాని వారు అన్వేషిస్తున్న విషయాలను మాత్రం వారు పొందలేకపోయిరి. కావున ఈ ప్రయత్నంలోనే వారికి కొన్ని రోజుల క్రితం ఇస్లాంను స్వీకరించిన ఒక మిత్రులు వారికి ఇస్లాంను గూర్చి ఒక కర పత్రమును వారికి అందించిరి. అందులో హజ్రత్ ఈసా (అ) శిలువపై మరణించలేదని గలదు. ఈ కర పత్రమును చూడగానే వారి కన్నులు నిండిపోయాయి. ఆ తరువాత వారు మరల ఇలా తెల్పిరి: ఆ కర పత్రము చదివిన తరువాత నేను మరల జీవించినట్లు భావించాను. కొన్ని సంవత్సారాల నుండి నా శరీరపు ఒక భాగం చచ్చుపడిపోయినట్లు భావించేదానిని. ఆ కర పత్రములో వారు వెదుకుతున్న ప్రశ్నలన్నింటికి సమాధాలు లభించినవి. ఆ తరువాత వారు మస్జిద్‌కు వెళ్ళి కొన్ని పుస్తకాలను కొనుగోలు చేయడం జరిగింది. వాటిని పఠించడం జరిగింది. చివరికి వారు అమెరికాకు చెందిన ఫ్లాడ్‌లిఫియాలో బైఅత్ చేయు భాగ్యమును పొందారు. వారు తమ జీవితపు చివరి క్షణాల వరకు ఇక్కడే నివసించిరి. ఒకసారి వారు "హజ్రత్ ఈసా శిలువపై మరణించలేదు" అని వ్రాసి ఉన్న ఈ కర పత్రమే నేను స్వచ్ఛమైన, వాస్తవమైన ఇస్లాం ధర్మమును స్వీకరించుటకు కారణమైనదని తెల్పిరి. ఒక అహ్మదియురాలిగా 57 సంవత్సరాల జీవితంను గడిపినారు. ఈ జీవిత కాలంలో వారు జమాఅత్ మరియు ఖిలాఫత్ అహ్మదియ్య పట్ల ఎంతో వినయ, విధేయతలను, ప్రేమాభిమానాలను ప్రదర్శించిరి. విధేయతలో వారు ఇతరులకు ఒక ఉదాహరణగా నిలిచిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మతుల్లాహ్ అలైహి కాలంలో 15 సంవత్సరాల పాటు సదర్ లజ్‌నాగా సేవలందించిరి. ఆ తరువాత వారు గౌరనీయులైన సభ్యురాలిగా కొనసాగుతు వచ్చిరి. వీరికి అమెరికా మరియు ఆఫ్రికా డెస్క్‌లకు సలహా సభ్యురాలిగా ఉండే అవకాశము కూడ లభించింది. వారి హృదయం ఎల్లప్పుడు ప్రచారం వైపు మళ్లి ఉండేది. వారు క్రైస్తవ కుటుంబము నుండి వచ్చినందున వారు ఎంతో ప్రభావ వంతముగా విజ్ఞానురాలిగా క్రైస్తవులకు ప్రచారం చేసేవారు. వారి ప్రయత్నం వలన అనేకులు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఈ విధముగా వారు అనేకమంది సంస్కరణకు కారకులు అయినారు. ఎల్లప్పుడు సోదరభావం, ప్రేమాభిమానాలతో ఇతరులకు హితబోధ చేసేవారు. ఘానా, నైజీరియా వంటి దేశాలలో అనేక మార్లు ప్రచారం చేయడం వలన వారు "సల్మా ఘని ఒక శత్రువు" అనే పేరుతో ఆయా ప్రాంతాల క్రైస్తవులు వారిని పిలిచేవారు. అమెరికా జమాఅత్‌లో వారు ఎల్లప్పుడు ఒక పవిత్రురాలిగా, పుణ్యాత్మురాలిగా, సహృదయురాలిగా గుర్తుంచబడేవారు.

అల్లాహ్ క్రీ॥శే॥ వారికి ఉన్నత స్థాయిని కల్పించుగాకా!, వీరి వలన అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారి విశ్వాసంను పటిష్టపర్చు గాకా!, ఇస్లాం స్వచ్ఛమైన, వాస్తవమైన సందేశమును ఆలకించి స్వీకరించే భాగ్యమును అల్లాహ్ తాలా అమెరికనులకు అనుగ్రహించు గాకా! (ఆమీన్). ★ ★ ★

**ఆరాధనలలో పర్జ్ నమాజ్‌లు ఇతర నమాజ్‌ల కన్న చాలా ప్రత్యేకత కల్గినవి. వీటిని ఆచరించుట వైపు ప్రతి అహ్మది కుటుంబీకులు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. అందుకే మీరు స్వయముగా క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుచూ, మీ సంతానాన్ని కూడ నమాజ్‌లు సల్పునట్లు తీర్చిదిద్దగలరు. వాటితో పాటు దుఆలు చేయడంను తమ దినచర్యగా మలుచుకోవాలి.**

**అత్యుధునిక పరికరాలలో చాలా వరకు అశ్లీలత అధికముగా ఉన్నది. ఉదా॥ అంతర్జాలము (ఇంటర్నేట్), సామాజిక ప్రచార సాధనాలు (సోషల్ మీడియా) వంటిని వాటిని అధికముగా చెడు పనుల కొరకు ఉపయోగిస్తున్నారు. ప్రజలు చరవాణి (మొబైల్ ఫోన్)లలో ప్రత్యక్ష (ఆన్‌లైన్)ముగా చాటింగ్ చేస్తూ అధిక సమయమును వృధా చేస్తు కనిపిస్తుంటారు.**

**నా ఈ హితబోధనలను గుర్తుంచుకొనుము. వాటిని ఆచరించుటకు ప్రయత్నించుము.**

లండన్
ఎం.ఏ 21-09-2017

ప్రియమైన భారతదేశ లజ్‌నా ఇమా అల్లాహ్ సభ్యురాల్లారా!

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు.

నాకు మిక్కిలి ఆనందంను కల్గించు విషయమేమనగా, ఈ సంవత్సరము కూడ మీ అందరికి మీ శాఖల పరమైన వార్షిక సమావేశాలు నిర్వహించుకునే భాగ్యము లభిస్తుంది. మీ ఈ నిర్వాహణలో అల్లాహ్ తాలా అన్ని రకాల శుభములను చేకూర్చుగాకా!, అంతేగాకా నమావేశాలలో పాల్గొనే వారందరిపై చక్కటి ప్రభావాన్ని చూపునుగాకా!. ఆమీన్. ఈ సందర్భమును పురస్కరించుకొని ఒక సందేశమును పంపమని నన్ను కోరడమైనది. కావున ఈ సందర్భమున నేను మీకు కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వదలిచాను.

నేటి ఈ ఆధునిక కాలంలో ప్రజలు దైవాదేశాలను పట్టించుకోవడం లేదు. దైవాన్ని, ధర్మాన్ని అపహాస్యము చేస్తున్నారు. వాటిని అనుసరించడం మూర్ఖత్వానికి నిదర్శనంగా భావిస్తున్నారు. కాని మీరు అదృష్టవంతులు. ఎవరినైతే అల్లాహ్ తాలా తన తేజస్సుతో తేజోమయం చేసి ఈ కాలంలో అవతారపురుషునిగా అవతరింప జేసిన వారిని విశ్వసించే భాగ్యము మీకు లభించింది. అంతేగాకా ఖిలాఫత్ అహ్మదియ్యతో మిమ్ములను అనుసంధానం చేయడమైనది. దేవుని ఉపకారాలలో ఇదొక ఉపకారము. అందుకు మీరు కృతజ్ఞత తెల్పుకోవడం కోసం మీ విశ్వాసం పటిష్టముగా ఉండడం తప్పనిసరి. సత్కార్యములు ఆచరిస్తూ ఉండవలెను. కరుణా ప్రపూర్ణుడైన దేవుని దాసులు అలవర్చుకోవాలని పవిత్ర ఖుర్‌ఆన్‌లో సూచించిన లక్షణాలను తప్పకుండా అలవర్చుకోవలెను. ఉదాహరణకు వారు నేలపై వినమ్రతతో, విధేయతతో నడుస్తుంటారు. వారిలో గర్వము, పొగరు ఉండవు. చిన్న చిన్న విషయాలకే ఉద్రేకులు అయ్యే వారు కొందరు ఉంటారు. వారి అభిప్రాయాలకు భిన్నముగా వ్యవహరించినచో వారికి కోపం వస్తుంది. ఈ విషయాలు గుణగుణాలపై ప్రభావితం చూపుతాయి. నెమ్మది నెమ్మదిగా పుణ్యకార్యముల ప్రభావాన్ని నాశనం చేస్తుంటాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

"రుహ్మా అనే పదానికి సరైన వారసులు, భూమిపై ఎంతో విధేయతతో నడుచుకొనువారు. దుష్టులు వారికి ఎదురైనప్పుడు శాంతి, దయామయమైన పదాలు పలుకుచూ వారి నుండి దూరముగా వెళ్ళిపోతారు. అనగా కఠినత్వమునకు బదులు మృదుత్వంను, దూషణలకు బదులు దుఆలతో వ్యవహరిస్తుంటారు."

(బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 449, అనుబంధము)

కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అలజడులను అంతం చేయడం ఒక అహ్మది ప్రత్యేకత కావలెను. ఒకవేళ ప్రతి అహ్మది మహిళ ఈ విషయాన్ని అర్థం చేసుకున్నచో పరస్పరం తగువు లాడుకోవడం, కోపగించుకోవడం వంటివి అన్ని దూరమవుతాయి. ఫలితముగా పరస్పరం సామరస్యముగా ఉంటూ సంది చేసుకోవడం, ఒకరి తప్పులను మరొకరు క్షమించుకోవడం వంటి గుణాలు జన్మిస్తాయి.

మరల మీరు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా రాబోవు తరాల వారికి శిక్షణను ఇస్తూ, వారికి దేవునితో అనుబంధమును కల్పించడం మీ బాధ్యత. అందుకు తగిన ఉత్తమోత్తమ మార్గం నమాజ్‌లు సల్పడం. ఆరాధనల వలన విశ్వాసం కూడ పటిష్ట మవుతుంది. పవిత్ర ఖుర్‌ఆన్‌లో మానవుని జన్మ ముఖ్య లక్షణం కేవలం ఆరాధనయేనని తెలుపడం జరిగింది. ఆరాధనలలో పర్జ్ నమాజ్‌లు ఇతర నమాజ్‌ల కన్న చాలా ప్రత్యేకత కల్గినవి. వీటిని ఆచరించుట వైపు ప్రతి అహ్మది కుటుంబీకులు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. అందుకే మీరు స్వయముగా క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పుచూ, మీ సంతానాన్ని కూడ నమాజ్‌లు సల్పునట్లు తీర్చిదిద్దగలరు. వాటితో పాటు దుఆలు చేయడంను తమ దినచర్యగా మలుచుకోవాలి. ఎందుకనగా కరుణామయుడైన దేవుని దాసుల లక్షణాలలో ఒక లక్షణం వారు రాత్రి వేళలో మేల్కొని దుఆలు చేస్తుంటారు. ఈ విషయాన్ని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

" ఒకవేళ మీరు సురక్షితముగా ఉండదలచినచో, మీ గృహాలలో శాంతి, సామరస్యములు నెలకొల్పదలచినచో అందుకు మీరు అధికముగా దుఆలు చేయగలరు. మీ గృహాలను దుఆలతో నింపి వేయుము. ఏ గృహములో ఎల్లప్పుడు దుఆలు చేయబడునో ఆ గృహమును అల్లాహ్ తాలా ఎన్నడు నాశనం చేయడు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 232)

మరో ముఖ్య విషయమేమనగా, మీ ఆలోచనలను, మీ అలవాట్లను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి ఖలీఫాల బోధనలకు అనుగుణముగా మార్చుకోగలరు. మీ సమయాన్ని మంచి పనుల కొరకు ఉపయోగించుము. అత్యుధునిక పరికరాలలో చాలా వరకు అశ్లీలత అధికముగా ఉన్నది. ఉదా॥ అంతర్జాలము (ఇంటర్నేట్), సామాజిక ప్రచార సాధనాలు (సోషల్ మీడియా) వంటిని వాటిని అధికముగా చెడు పనుల కొరకు ఉపయోగిస్తున్నారు. ప్రజలు చరవాణి (మొబైల్ ఫోన్)లలో ప్రత్యక్ష (ఆన్‌లైన్)ముగా చాటింగ్ చేస్తూ అధిక సమయమును వృధా చేస్తు కనిపిస్తుంటారు. ఒక విశ్వాసి ఇలాంటి చెడు కార్యకలాపాల నుండి దూరముంటాడు అనే విషయమును గుర్తుంచుకోవాలి. అందుకే స్వయముగా మీరు కూడ వాటి నుండి దూరం ఉంటూ, మీ పిల్లలను కూడ దూరంగా ఉంచండి. అదే విధముగా లెక్క లేనన్ని టి.వి చానల్స్ గలవు. ఇవన్నియు ఆధ్యాత్మికతను, సుగుణాలను నాశనం చేయుటకు షైతాన్ ఎంచుకున్న దాడుల విధానాలు. అందుకే అత్యాధునిక పరికరాలను వినియోగించడంలో అహ్మదీయులందరు జాగ్రతలు పాటించాలి. అహ్మదియ్యత్‌ను సత్యమైనదని భావించి మీరు విశ్వసించినప్పుడు, అల్లాహ్ తాలా నిషేదించిన ప్రతి అంశం నుండి దూరముండుటకు ప్రయత్నించాలనే ఆలోచన ఎల్లప్పుడు కలుగవలెను. మీరు ఈ అత్యాధునిక పరికరాలను సరైన మార్గములో వినియోగించి మీ ఆధ్యాత్మిక, ప్రాపంచిక ప్రగతిని సాధించుకోవచ్చును. జమాఅత్ వెబ్‌సైట్ "**అల్ ఇస్లాం**" లో ఎంతో ధార్మిక విజ్ఞానం పొందుపర్చబడినది. దాని ద్వారా మీ విజ్ఞానాన్ని పెంచుకోగలరు. సాంప్రదాయాలను, సిద్ధాంతాలను నేర్చుకోగలరు. అదే విధముగా ఎం.టి.ఏ ను కూడ చూడండి. మీ పిల్లలకు కూడ అలవాటు చేయండి. నా జుమా ప్రసంగాలను ఇంట్లో అందరు ఒకే చోట కూర్చొని వినండి. ఆ తరువాత పిల్లలను అందులోని కొన్ని విషయాలను గూర్చి అడిగిచూడండి. ఫలితంగా వారు తరువాత వచ్చే జుమా ప్రసంగమును శ్రద్ధతో వింటారు. ఈ కాలంలో అహ్మదియ్య ఖిలాఫత్‌ను అల్లాహ్ తాలా మీకు ఒక వరముగా ప్రసాదించాడు. ఖలీఫా గారి ప్రసంగములో అసాధారణమైన ప్రభావమును అల్లాహ్ తాలాయే పుట్టించును. అందుకే ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలు, స్వచ్ఛత, విశ్వాసం కల్గి ఉన్న ప్రపంచ అహ్మదీయులందరు వర్తమాన ఖలీఫా ప్రత్యక్షముగా ఏదేని హితబోధ చేసినచో దానిని ఆలకించి, వెంటనే ఆచరించుటకు ప్రయత్నిస్తూ పుణ్యమును మూట గట్టుకొనును. వారు ఆయా ఆదేశాలపై ఆచరించి తమ ఆధ్యాత్మిక ప్రగతిని వృద్ధి చేసుకుందురు. ఫలితముగా వారి పిల్లల క్రమశిక్షణ కూడ చాలా సులువుగా పూర్తి అవుతుంది.

కావున నా ఈ హితబోధనలను గుర్తుంచుకొనుము. వాటిని ఆచరించుటకు ప్రయత్నించుము. గతంలో కన్న అధికముగా తమ సంస్కరణవైపు శ్రద్ధ కనబర్చు వారలుగా అల్లాహ్ తాలా మిమ్ము తీర్చిదిద్దుగాకా!, దేవుని పట్ల భక్తిని పెంచుకొను వారగుదురు గాకా!, మీ సంతానాన్ని కాపాడుకొను వారగుదురు గాకా!. (ఆమీన్).

ఇట్లు
మీ ఖలీఫతుల్ మసీహ్
మిర్జా మస్రూర్ అహ్మద్.
ఐదవ ఉత్తరాధికారి.లండన్

( 16 వ పేజి తరువాత చదువుము)

కావున నేడు చేయునవన్ని కేవలం యుద్ధాలు మాత్రమే, అవి ఎంతకు జిహాద్ అనబడవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అవతరణ ఉద్దేశమును గూర్చి ఇలా తెల్పిరి: నేను రెండు పనుల కోసం అవతరించాను. ఒకటి ప్రజలు తమను సృష్టించిన దైవాన్ని గుర్తించి అతనితో అనుబంధమును పెంచుకొనునట్లు చేయడం, రెండవది ప్రపంచములో శాంతిని స్థాపించడం కోసం ప్రజలు ఒకరు మరొకరి హక్కులను చెల్లించునట్లుగా తీర్చిదిద్దడం.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెల్పిరి: నేడు లిట్రేచర్స్ ద్వారా , మీడియా ద్వారా ఇస్లాంపై దాడులు చేయుచున్నారు. ఆ దాడులను కూడా ఈ మాధ్యామాల ద్వారనే ఎదుర్కొవలెను. అందుకే అహ్మదియ్య జమాఅత్ పవిత్ర ఖుర్‌ఆన్‌ను వివిధ భాషలలో అనువాదిస్తుంది. అధిక సంఖ్యలో లిట్రేచర్స్‌ను ప్రచురిస్తుంది. ఇస్లాంపై చేస్తున్న దాడులను మీడియా ద్వారానే తిప్పుకొట్టుటకు ప్రయత్నించి, స్వచ్ఛమైన ఇస్లాంను ప్రపంచానికి పరిచయం చేయుటకు ప్రయత్నిస్తున్నాము.

కాంగ్రేస్ ముఖ్య సభ్యులు సాలూదూర్ బిలారో జూనియర్ గారు అక్కడ అసిస్టెంట్ మెజారిటి ఫ్లోర్ లీడర్‌గా కాంగ్రేస్‌లో ఉన్నత పదవిని చేపట్టుచున్నారు. వారు జల్సాలో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియపర్చిరి: ఇది నాకు కనువిప్పు కలుగజేయునట్టి సందర్భము. ఈ కనువిప్పు ద్వారా నేను ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. జమాఅత్ సభ్యులు ఎంతో ప్రేమాభిమానాలతో, సత్ప్రవర్తనతో పరస్పరం కలుసుకోవడం, ఒకరు మరొకరికి సహకరించుకోవడం నన్ను ఎంతగానో ఆనందింప జేసింది. ఈ అనుభవమే ఇస్లాంను గూర్చి తెలుసుకొనుటకు నన్ను ప్రోత్సహించింది. నాకు తెలియని ఒక అందమైన ఇస్లాంను నేను తెలుసుకోగలిగాను. మీడియాలో ఇస్లాంను గూర్చి ప్రచారం చేసే కథనాలకు ఇస్లాం ధర్మమునకు ఎలాంటి సంబంధము లేదనే విషయమును నేను ఇక్కడి వచ్చాకే తెలుసుకున్నాను.

హుజూర్ అన్వర్‌తో భేటి అయినా తరువాత మరల వీరు ఇట్లనిరి: అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు ఎంతో ప్రతిభావంతులైన వ్యక్తిత్వం గలవారు, నిజమైన నాయకులు. వారే నిజమైన ప్రముఖులు, సామరస్యం గల నాయకులు. ఒక పెద్ద వ్యవస్థను నడిపించే సామార్థ్యం గల వారు, తమ జమాఅత్ సభ్యులను ఎంతగానో ప్రేమించే వ్యక్తిత్వం గలవారు. ప్రతి విషయంలో వారి శ్రేయస్సును కోరుకునే వారు. ప్రపంచపు అన్ని విషయాలను గూర్చిన పరిజ్ఞానం గలవారు. అందుకు నిదర్శనం ఒక సమావేశంలో వారిని అడిగిన ప్రతి ప్రశ్నకు ఎంతో అద్భుత సమాధానమును ఇవ్వడం. జీహాద్‌ను గూర్చి ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ గారు సంతృప్తికరమైన సమాధానమును ఇచ్చిరి. వారు ఇచ్చిన సమాధానములో ఎలాంటి అనవసరపు విషయము లేదు. ఫిలిప్పైన్‌లో గల ఉగ్రవాదం, తీవ్రవాదంను అంతమొందించుటకు అంతర్జాతీయ సంఘాలు ఏ విధముగా కృషి చేయాలి?, ఎలాంటి పాత్రను పోషించాలి? అని నేను అంతర్జాతీయ ధర్మాలను గూర్చి ప్రశ్నించాను. అందుకు సమాధానం కూడ ఎంతో అద్భుతముగా ఇచ్చారు. వారు తమ సమాధానంలో ఏ ముస్లిం నాయకుడిని గాని, ఏ దేశ అధ్యక్షున్ని గాని ఏ విధముగాను దూషించలేదు. కాని ఏ స్థాయిలో అంతర్జాతీయ సంఘాలు పనిచేయవలెనో ఆ స్థాయిలో అవి పని చేయడం లేదని మాత్రం తెల్పినారు.

మునేలా బుల్లేటిన్ పత్రిక యొక్క సీనియర్ జర్నలిస్ట్ ఎలీనా అబెన్ గారు తన అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు: జల్సాలో పాల్గొన్నందున నేను చాలా విషయాలను నేర్చుకోగలిగాను. ప్రత్యేకించి నేను జల్సా ప్రాంగణంలో గల క్రమ శిక్షణ మరియు ఆతిథ్య విధానాన్ని చూసి ఎంతో ప్రభావితున్ని అయినాను. జమాఅత్ సభ్యుల ప్రేమాభిమానాలు, స్వచ్ఛత, ఆతిథ్య మర్యాదలు, క్రమ శిక్షణ మమ్మొ ఎంతోగానో ప్రభావితం చేశాయి. జమాఅత్ అహ్మదియ ఇమాం గారు ఎంతో ప్రజ్ఞాశీలి, వారి ప్రసంగాలు ఇంకా వినాలి అనిపిస్తుంటాయి. ప్రతి ఒక్కరు వారిని గౌరవించేలా, సత్ప్రవర్తనతో వ్యవహించేలా వారి వ్యక్తితం గలదు. అహ్మదీయ ఇమాం గారు మా ప్రశ్నలన్నింటికి ఎంతో సంతృప్తికర సమాధానం ఇచ్చిరి. వారు అనవసరపు విషయాలును గూర్చి ప్రస్తావించకుండా కేవలం సూటిగా, చక్కగా సమాధానాలు ఇచ్చారు, ఈ విషయం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. అంతేగాకా హుజూర్ గారిలో ఎంతో వినమ్రత గలదు, ఆ వినమ్రత ఎంతటి వారినైన వారి ముందు మర్యాదగా చేతులు కట్టుకొని నిలబడేలా చేస్తుంది. వారిని కలుసుకోవడానికి ముందు సమయం తక్కువగా ఉన్నందున త్వరగా వారిని కలసి ఆ తరువాత లండన్ నగరమును చుట్టి రావాలని భావించాము, కాని వారితో సమావేశమైన తరువాత ఇంకా వారితోనే సంభాషించినో బాగుండును అనే ఆలోచనలు మదిలో మొదలయ్యెను.

ఫిలిప్పైన్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి భేటి 12 గంటల 45 నిమిషాల వరకు కొనసాగింది. చివరికి బృంధ సభ్యులు అందరు కలసి హుజూర్ అన్వర్‌తో ఫోటో దిగినారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మహమూద్ ప్రాంగణమునకు విచ్చెసిరి. అక్కడ కిరోషియా, మెసిడోనియా నుండి వచ్చిన బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాతో కలిసే భాగ్యమును పొందారు.

**కిరోషియా, మెసిడోనియా బృంధాలతో హుజూర్ అన్వర్ సమావేశం:**

కిరోషియా నుండి ఈ సంవత్సరం 121 మంది సభ్యులతో కూడిన ఒక బృంధం జల్సాలో పాల్గొనుటకు వచ్చింది. ఆ బృంధంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులు, న్యాయవాదులు, ప్రొఫేసర్స్, ఉపాధ్యాయులు, డైరక్టర్స్ ఆఫ్ అరబిక్ లాంగ్వేజ్ సెంటర్స్, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ఇంజనీర్లు, వ్యాపార వేత్తలు వంటి ప్రముఖ వ్యక్తులు గలరు. అదే విధముగా మెసిడోనియా దేశం నుండి వచ్చిన బృంధములో ఇద్దరు పాత్రికేయులు, ఇతర అతిథులు గలరు.

ముందుగా బృంధ సభ్యులు తమను తాము పరిచయం చేసుకున్నారు, ఆ తరువాత జల్సా సాలాన ఏర్పాటు చాలా బాగున్నాయని, తమ పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపించారని, తమకు అన్ని రకాల వసతులను, సౌకర్యాలను కల్పించారని కొనియాడారు. ఆ తరువాత జల్సా సాలాన నిర్వాహాకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యూరప్ ఐక్యతను గూర్చి అడిన ప్రశ్నకు సమాధానమునిస్తూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిఇల్ అజీజ్ ఇలా తెలిపారు: నేను యూరప్ పార్లమెంట్‌లో ప్రసంగించిన సమయంలో కూడ యూరప్ ఐక్యతగా ఉంటేనే ప్రయోజనం పొందుతుందని వారికి సూచించాను.

మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిఇల్ అజీజ్ ఇలా తెల్పిరి: ధర్మములో ఎక్కడ బలవంతము లేదు. ధర్మము అనేది మనస్సు సంబంధించిన అంశం. ఈ అంశంలో మీరు ఎవరిని కూడ ప్రలోభపెట్టలేరు.

కిరోషియా నుండి వచ్చిన బృంధ సభ్యులలో ఒక అతిథి మిష్టర్ ములాబెగోవిక్ సీడ్, న్యాయవాది గారు జల్సా ఏర్పాట్లను చూసి ఎంతో ప్రభావితుడయ్యెను. హుజూర్ అన్వర్‌తో భేటి సందర్భలో ఎంతో ఉద్రేకము చెందుతూ హుజూర్‌తో ఇలా తన భావాలను తెలుపెను: నేను సరిగా ఆంగ్ల భాషలో మాట్లాడలేను, ఉర్దు భాషలో మాట్లాడలేను. కాని నేను తెల్పునదేమనగా గత సంవత్సరము నేను ఒక ముసల్మాను వ్యక్తిగా జల్సాలో పాల్గొన్నాను. కాని ఈ సంవత్సరము మాత్రము ఒక అహ్మదీ ముస్లింగా నేను మా ప్రాంతమునకు తిరిగి వెళ్ళుచున్నాను.

కిరోషియా పార్లమెంట్ సభ్యులు మిష్టర్ హెజిడికోవిక్ డొమాంగోజ్ అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమమును చూసి "ఆ కార్యక్రమము నన్ను ఎంతగానో ప్రభావితం చేసిందని" తెల్పిరి. నేను క్రైస్తవధర్మపు విశ్వాస పున:పటిష్ట కార్యక్రమములో అనేక సార్లు పాల్గొన్నాను. కాని అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమములో కనిపించిన అహ్మదీయ జమాఅత్ సభ్యుల మనోభావాలు, స్వచ్ఛత, ధర్మము పట్ల విశ్వాసము, గౌరవము మరెక్కడ కనిపించదు. ఈ దృశ్యాలు ఎంతో అమోఘం, అద్భుతం, ఆశ్చర్యభరితం, ఇవి నా జీవితాంతము గుర్తిండిపోతాయి.

కిరోషియా నుండి వచ్చిన ఒక మహిళ అతిథురాలు, మిలికిక్ డోలోర్స్ గారు న్యాయవాదులు, మరియు మానవ హక్కుల ఒక సంఘమునకు అధ్యక్షురాలు, వీరి తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ఇలా తెల్పిరి: జల్సా సాలాన ప్రసంగాలు మరియు ప్రపంచములో జమాఅత్ అహ్మదియ్య చేస్తున్న మానవత కార్యక్రమాల గూర్చి విన్న తరువాత నాకు ఎన్నో విషయాలు తెలిసాయి. ఇకపై నేను కూడ ఈ (మానవత) కార్యక్రమాలను గతంలో కన్న ఎంతో ఉన్నతముగా నిర్వహించెదను.

కిరోషియా నుండి వచ్చిన మరొక అతిథురాలు కత్రీన సాలిక్ గారు తన అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: వీరు గతంలో చర్చిలో కన్యగా పనిచేసిరి. నేడు వారు సత్యాన్వేషణలో ఉన్నారు. వారు ఇట్లనిరి: జల్సా సాలాన కార్యక్రమాలు, అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలు, మరియు జమాఅత్‌ను గూర్చి తెలుసుకున్న తరువాత నా విజ్ఞానం పెరిగింది. అతి త్వరలోనే నేను నా సత్యాన్వేషణ ప్రయాణంలో చివరి మజిలికి చేరుతుందని భావిస్తున్నాను. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగాలు నా మేథస్సును పెంచాయి. నేను అన్ని విషయాలను ఎంతో క్షుణ్ణముగా పరిశీలించ సాగాను.

(రాబోవు సంచికలో)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 18-25 JAN 2018 Issue No. 3-4

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# జల్సా సాలాన ఇంగ్లాండ్ 2017 సందర్భముగా సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి కార్యక్రమాలు.

## జమాఅత్ అహ్మదీయ మానవజాతి అంతటికి ఒక ఉదాహరణ.

" నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్దులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. " **(హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ డుప్లాన్ గారు).**

" జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు." **(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)**

" ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం."

**(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫేసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )**

" జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. "

**(గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ ఫాస్టరు.)**

**(నివేదిక : అబ్దుల్ మాజిద్ తాహిర్, ఎడిష్నల్ వకీలు త్తబ్షీర్, లండన్.)**

**(జులై 31, 2017. సోమవారం.) రెండవ భాగం.**

హేటి ప్రధానమంత్రి ప్రతినిధి జోసోఫ్ పేరి రిచార్డ్ డుప్లాన్ తన అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి: జల్సాలో పాల్గొనుటకు ముందు నాలో ఎన్నో భయాందోళలను ఉండేవి. వీరు ఎలాంటి ముసల్మానులు? అక్కడికి వెళ్లినచో వారు నన్ను ఏమి చేస్తారో? అని ఆలోచించేవాడిని. కాని జల్సాలో పాల్గొన్న తరువాత నాలో ఉన్నటువంటి భయాందోళనలు అన్ని దూరమైనాయి. ప్రతి ఒక్కరు సాధారణ పౌరులుగా, విశాల మనస్తత్వంతో ఉన్నారు. నలువైపుల సోదరభావపు వాతవరణం కనిపిస్తుంది. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారిని మర్యాద పూర్వకముగా కలసినప్పుడు వారి వద్ద కేవలం ఆధ్యాత్మికతకు చెందిన తేజస్సుయే గాకుండా ప్రపంచ పరిపాలనకు చెందిన ఎంతో విజ్ఞానం గలదని తెలుసుకున్నాను. భేటి అయిన సందర్భములో వారితో నాకు ఏదో అనుబంధము ఉన్నట్లు నాలో భావనలు కలిగాయి. నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్దులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది.

హేటి బృంధంతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 12 గంటల 25 నిమిషాల వరకు భేటి అయినారు. ఆ తరువాత బృంధ సభ్యులందరు హుజూర్ గారితో కలసి ఫోటో తీయించుకునే భాగ్యమును పొందారు. వీరి తరువాత కార్యక్రమము ప్రకారం ఫిలిప్పైన్ నుండి వచ్చిన బృంధ సభ్యులు 12 గంటల 30 నిమిషాల నుండి హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యారు.

**ఫిలిప్పైన్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ భేటి:**

ఫిలిప్పైన్ నుండి 5గురు సభ్యులు గల ఒక బృంధం జల్సా సాలాన యు.కేలో పాల్గొనుటకు వచ్చినది. వారిలో ముఖ్యులు ఒక కాంగ్రేస్ సభ్యులు, **సాలూదూర్ బిలారో** గారు, వారి శ్రీమతి, మరొక పాత్రికేయులు ఎలీనా అబెన్ గారు ఉన్నారు, ఎలీనా అబెన్ గారు అక్కడి ప్రముఖ పత్రిక మునీలా బుల్టేన్ యొక్క సీనియర్ కరస్పాండెంట్‌గా బాధ్యతలు చేపట్టుచున్నారు.

పాత్రికేయుడు అడిగిన ఒక ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా సమాధానం ఇచ్చారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో 13 సంవత్సరాల పాటు దౌర్జన్యమును భరించారు. కాని ఆ కాలంలో వారు (స) ఏ దౌర్జన్యానికి, ఏ దాడికి తిరిగి సమాధానం ఇవ్వలేదు. 13 సంవత్సరాల పాటు బాధలను అనుభవించిన తరువాత వారు (స) మదీనాకు వలస వెళ్లిరి. మక్కా అవిశ్వాసులు వారిని అక్కడ కూడ హింసించుటకు ప్రయత్నించారు. అందుకే వారు మదీనా వెళ్ళి ఇస్లాం ధర్మమును, ముసల్మానులను అంతమొందించాలనే ఆలోచనలతో అక్కడి ముసల్మానులపై దాడులు జరుపడం ప్రారంభంచారు. అప్పుడు వారి దాడులకు ప్రతి దాడులు చేయమని అల్లాహ్ తాలా ముసల్మానులకు అనుమతి నిచ్చెను. ఒకవేళ వారి దాడులకు ప్రతి దాడులు చేయనిచో వారు ప్రార్థన మందిరాలు, చర్చులను, యూదుల ప్రార్థన స్థలాలు మరియు మస్జిద్‌లను కూలగొట్టేవారు. అన్ని ధర్మాల వారి ప్రార్థన మందిరాలను కాపాడుకోవడం కోసం వారి దాడులను ఎదుర్కొనుమని అల్లాహ్ తాలా ముసల్మానులకు అనుమతి నిచ్చెను. తమపై జరుపే దాడులను ఎదుర్కొంటున్న సమయంలో మహిళలను, పిల్లలను, వృద్ధులను, ధార్మిక పండితులను హతమార్చకూడదని, చెట్లను నరికి వేయకూడదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు హితబోధ చేసేవారు.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: నేడు ప్రపంచములోని ఏ చిన్న దేశమైన, పెద్ద దేశమైన ఇస్లాం ధర్మముపై దాడులు చేయడం లేదు. అవి కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే ఇతర దేశాలపై యుద్ధాలు చేయుచున్నాయి.

( 15 వ పేజీలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz